# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 29 జనవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8




# 'రుణయాప్'ల ఉచ్చులో.. యువత

- ఉపాధి లేకనే అప్పుల కోసం అగచాట్లు
- బ్యాంకులు రుణాలివ్వనందుకే పక్కదారి
- రుణయాప్లను అరికట్టకపోతే అనర్థాలు ...
- మరోవైపు సైబర్ నెరగాళ్ల చేతుల్లో సైతం చిక్కుతున్న యువత

**కోదాడ, జనవరి 28 (నినాదం న్యూస్):** ఏటేటా పెరిగిపోతున్న నిరుద్యోగులు తమ కుటుంబాలను పోషించుకోవడానికి అపసోపాలు పడుతున్నారు. ఉపాధి కోసం ఊర్లను వదులుతున్నప్పటికీ తగిన జీవనోపాధుల్లేక తమ అవసరాల కోసం అప్పులిచ్చే వారి కోసం వెతకడం పరిపాటిగా మారింది. ఇదే అదునుగా భావించి ప్రైవేటు వడ్డీ వ్యాపారులు రుణయాప్ నిర్వాహకులు అప్పులు తీసుకునే వ్యక్తుల అవసరాలను బలహీనతగా చేసుకొని షూరిటీలు లేకుండా, క్షణాల్లో రుణాలను ఇస్తామని నమ్మ బలుకుతున్నారు. దీంతో ప్రజలు రుణయాప్ లను ఆశ్రయించి, వాళ్ళు పెట్టే షరతులకు ఒప్పుకొని అగ్రిమెంట్లు రాసిచ్చి ఆ తర్వాత కడగండ్ల పాలవుతున్నారు. అప్పులు రాబట్టడానికి ఆయా సంస్థలు పెట్టే ఇబ్బందులను తట్టుకోలేక చాలా మంది బలవన్మరణాలకు పాల్పడుతున్న సంఘటనలు నిత్యం జరుగుతున్నా, వాటిని కట్టడి చేయడానికి ప్రభుత్వాలు పట్టించుకున్న దాఖలాలు మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. జీవనోపాధి కోసం పనులు చేయడానికి ముందుకొచ్చే ప్రజలకు ప్రభుత్వాలు విధిగా ఉపాధి చూపించాలని రాజ్యాంగం నిర్దేశిస్తుండగా పాలకులు మాత్రం బాధ్యతలను విస్మరిస్తూనే ఉన్నారు. తమ పార్టీల ఆధీనంలో నడుస్తున్న ప్రభుత్వాలను కాపాడుకోవడానికి యత్నిస్తున్నారే తప్పా, పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రుణయాప్ లను, మైక్రో ఫైనాన్స్ ల ఆగడాలను అరికట్టడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఆర్థిక రంగ నిపుణులు

**ప్రాణాలను హరిస్తున్న రుణయాప్లు...**

ఇటీవలి సంవత్సరాల్లో దేశంలో రుణయాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. వాటిలో కొన్ని అధికారిక, చట్టబద్ధమైన యాప్లు ఉంటే... మరికొన్నింటిని అనధికారిక, మోసపూరిత యాప్లుగా గుర్తించారు. మూడు, నాలుగేళ్లుగా ఈ అక్రమ యాప్లు పెద్ద యెత్తున వ్యక్తిగత రుణాలు అందిస్తున్నాయి. ఎలాంటి పూచీకత్తు. పత్రాలతో పెద్దగా పనిలేకుండా క్షణాల్లో రుణాలు ఇస్తుండటంతో ఈ అనధికారిక యాప్ల వలలో చాలామంది పేద, మధ్యతరగతి ప్రజలు చిక్కుకున్నారు. ముఖ్యంగా యువత పెద్దసంఖ్యలో వీటికిఆకర్షితులవుతున్నారు.

**ఇష్టారాజ్యంగా వడ్డీల రేట్లు**

అప్పులపై పలు సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా 18-40 శాతం అధిక వార్షిక వడ్డీరేట్లను విధిస్తూ, భారీగా రుసుములను వసూలు చేస్తున్నాయి. తిరిగి డబ్బులు వసూలు చేసేటప్పుడేమో రుణ గ్రహీతల పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నాయి. దాంతో రుణయాప్ల వేధింపులను తాళలేక ఎంతో మంది బాధితులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మరోవైపు రుణయాప్ల మాటున మోసపూరిత, చట్టవిరుద్ధ కార్యకలాపాలూ పేట్రేగిపోతున్నాయి. కొన్ని అక్రమ రుణయాప్ల డేటా చౌర్యానికిపాల్పడటం ద్వారా వినియోగదారులకు తీవ్ర ఆర్థిక నష్టాలను కలిగిస్తున్నాయి. దేశ భద్రతకు ముప్పు వాటిల్లే కార్య కలాపాలకూ అవి తెగబడుతున్నాయన్న ఉదంతాలు బయటపడుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో అనధికారిక, మోసపూరిత రుణయాప్ల ఆగడాలను అరికట్టి రుణగ్రహీతలకు రక్షణ కల్పించేందుకు రిజర్వు బ్యాంకు 2021లో ఒక వర్కింగ్ కమిటీని నియమించింది. ఆ కమిటీ సిఫార్సుల ఆధారంగా 2022 సెప్టెంబర్లో రిజర్వు బ్యాంకు డిజిటల్ రుణాలపై సమగ్ర మార్గదర్శకాలను జారీచేసింది. డిజిటల్ రుణ దాతలు ఇచ్చే అప్పులపై వసూలుచేసే వార్షిక వడ్డీరేట్లు, ఇతరత్రా రుసుముల వివరాలన్నీ పారదర్శకంగా రుణ గ్రహీతలకు తెలియజేయాలని నిర్దేశించింది. అంతే కాకుండా,

మిగతా2లో

# చీకట్లో గ్రేటర్ కాలనీలు..

- రోడ్డు ఎక్కిన చర్లపల్లి కాలనీ సంఘాలు
- కాలనీల సమాఖ్య ఆధ్వర్యంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం



**మేడ్చల్ ప్రతినిధి, జనవరి28,(నినాదం న్యూస్):** గడిచిన ఆరు, ఏడు నెలలుగా కాప్రా సర్కిల్ పరిధిలో కాలనీల్లో చీకట్లు అలుముకున్నాయి. తక్షణమే పరిష్కారం చూపాలని సీసీఎస్ చర్లపల్లి కాలనీల సమాఖ్య సోమవారం ఆందోళన చేసింది. కాప్రా సర్కిల్ కార్యాలయం ఎదుట వీధి దీపాల నిర్వహణ మారిందని కరాబైన రోడ్ల స్థానంలో మరమ్మత చర్యలు చేపట్టాలని వీధి కుక్కల నియంత్రణపై చర్యలు చేపట్టాలని నాణ్యమైన మంచినీటి సరఫరా తదితర

# రోడ్డుపై వ్యక్తి హల్చల్..



**కోదాడ,జనవరి 28 (నినాదం న్యూస్):** కోదాడ నుండి హుజూర్ నగర్ వెళ్లే రహదారిలో ఫ్లై ఓవర్ దగ్గర తాగిన మైకంలో ఒక వ్యక్తి వాహనదారులను, వెళ్లకుండా రోడ్డుకు అడ్డంగా పడుకొని డాన్సులు చేస్తూ తీవ్ర ఇబ్బందుల గురి చేశారు. ఈ దృశ్యాన్ని కొంతమంది సెల్ ఫోన్ లో చిత్రీకరించారు. దాంతో ఆ వీడియో వైరల్ గా మారింది. కాగా చిలుకూరు, హుజూర్ నగర్ వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# రోడ్డు భద్రత మాసోత్సవంపై సమీక్ష సమావేశం

- ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో ప్రమాదాలు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి
- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



వివరాలు 2లో





# రోడ్డు భద్రత మాసోత్సవం పై సమీక్ష సమావేశం

- ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో ప్రమాదాలు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి
- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

**మేడ్చల్ ప్రతినిధి, జనవరి28,(నినాదం న్యూస్):** జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధికా గుప్తా అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా రోడ్లు భవనాల అధికారి, జిల్లా రవాణా అధికారి, ట్రాఫిక్ అదనపు డిసిపి, ఎసిపి సైబరాబాద్, కూకట్‌పల్లి, మేడ్చల్, మునిసిపల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లాలో రహదార్లపై జరుగుతున్న ప్రమాదాలు. వాటిని తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించడం జరిగినది. జిల్లాలో రహదార్లపై ప్రమాదాలు తగ్గించడానికి ట్రాఫిక్ పోలీసు వారితో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్లను ఇతర వాటాదారులను చైర్మన్ ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన పెంచడం కొరకు జనవరి నెలలో రోడ్డు భద్రత మాసోత్సవాలు.. జరుపుతున్నామని తెలిపారు.

# చీకట్లో గ్రేటర్ కాలనీలు..

(మొదటిపేజీ తరువాయి..)

సమస్యలు పరిష్కారం జరగాలని కోరుతూ పెద్దపెట్టున్న నినాదాలు చేసి నిరసన తెలిపింది. ఈ సందర్భంగా చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి మాట్లాడుతూ కొన్ని నెలలకాలంగా కాలనీలు బస్తీలలో వీధి దీపాలు సరిగా వెలగకపోవడంతో పోకిరీలు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారడంతో పాటు నిత్యం ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. మైకులు పెట్టీ అంతా బాగుందని గొప్పలు చెప్పుకునే బల్దియా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆయన కోరారు. రోజువారీగా ఇంటింటి చెత్త సేకరణపై నియంత్రణ లేదని పద్మా రెడ్డి అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిసిఎస్ ఉపాధ్యక్షులు కొండూరి మురళి పంతులు, సుడుగు మహేందర్ రెడ్డి, యావపురం రవి, గంప కృష్ణ, శ్రీనివాస్ నాయక్, బివి నరసింహారెడ్డి, తిరుమల్ రెడ్డి, చిత్తుల కిషోర్, మన్నె నరేష్, రాళ్ల బండి శ్రీనివాస్, వీరబ్రహ్మం, హరి కిషోర్, పలుగుల రమణ, లంక దాసరి సుధాకర్, కాటేపల్లి శివారెడ్డి, లక్ష్మీనారాయణ, రాజు గౌడ్, నరసింహ వంశరాజ్, కొండగళ్ల అశోక్, నారా నరసింహులు, బర్ల రామచంద్రారెడ్డి, కందుల సత్యనారాయణ, షాబాద్ దామోదర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ప్రసాద్ మీనా, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ‘రుణ యాప్’ల ఉచ్చులో యువత..




(మొదటిపేజీ తరువాయి..)

రుణ మొత్తాలను నేరుగా బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయాలనీ, రుణగ్రహీతల సమాచారాన్ని అధికారిక సర్వర్లలోనే భద్రపరచాలనీ రిజర్వు బ్యాంకు సూచించింది. అక్రమ డిజిటల్ రుణ కార్యకలాపాల నిరోధానికి ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలన్న కమిటీ సిపార్సును ఇప్పుడు ప్రభుత్వం అమలుచేస్తోంది. నిజానికి ప్రభుత్వం ఎందులో లోన్లు ఇవ్వలేదు. బ్యాంకులు ధనవంతుల ఇళ్ళవెంట తిరిగి, వారికి లోన్లు ఇచ్చి, వారు లోన్లు ఎలా ఎగరవేయ్యాలో వారికి వీరు బోధించి, వారి దగ్గర నుంచి ఆ ధనంలో భాగస్వామ్యం పొందుతున్న సంఘటనలు కళ్ళెదుట జరుగుతున్నా చూస్తూ ఉండడం మినహా చేయగలిగిందేమీ లేదని ఆర్థికరంగ పరిశీలకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

**సైబర్ నేరగాళ్ల వలలో...**

కోదాడ పరిసర ప్రాంతాల్లో ని గ్రామాల్లో చాలా మంది యువతి, యువకులు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్నారు. సైబర్ నేరాల కేసుల్లో 23 మందిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసింది. కోదాడ పరిసరాల్లోని రెం డు గ్రామాల్లో నివసిస్తున్న వందలాది మంది యువతి, యువకులు సైబర్ నేరగాళ్ల ఉచ్చు లో చిక్కుకున్నట్టు వెల్లడైంది.తొలుత ట్రేడింగ్‌లో లాభాలంటూ సైబర్ మోసగాళ్లు విసిరిన ఉచ్చులో కొంతమంది యువత చిక్కుకొని డబ్బులు పోగొట్టుకున్నారు. డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి తేవడంతో బ్యాంకు ఖాతాలు ఇస్తే కమీషన్లు ఇస్తామని సైబర్ నేరగాళ్లు నమ్మబలికారు. బ్యాంకు ఖాతాల్లోకి వచ్చిన డబ్బులను డాలర్లుగా పంపిస్తే 5 శాతం కమీషన్ అంటూ ఆశ చూపారు. దీంతో డబ్బులు పోగొట్టుకున్న యువతతోపాటు చాలా మంది బ్యాంకు అకౌంట్ నంబర్లు ఇవ్వడం మొదలుపెట్టారు. అయితే ట్రేడింగ్ కేసు దర్యాప్తులో రెండు ఖాతాలు కోదాడ పరిసర గ్రామాల్లోనివిగా గుర్తించారు. అక్కడికి వెళ్లి ఆరా తీయడంతో ఒకటి కాదు.. రెండు కాదు.. వందల మంది యువత సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకున్నట్టు తేలింది. ఇటువంటి సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సైతం పలుమార్లు హెచ్చరిస్తున్న కొంతమంది యువత పెడచెవిన పెడుతున్నారు. దీంతో భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ప్రజల పేర్కొంటున్నారు.

**చదువుకు తగిన ఉపాధి లేకనే అనర్థాలు**

చదువుకు తగిన ఉద్యోగాలు, ఉపాధి చూపకపోవడం వల్ల నిరుద్యోగం ఏటేటా పెరుగుతున్నది. తాము అధికారంలోకి వస్తే క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం కోట్లాది ఉద్యోగాలిస్తామని నమ్మబలికే అన్ని పార్టీలు, గద్దెనెక్కిన అనంతరం సాకులు వెతకడం తప్పా హామీల అమలుకు కృషి చేయకపోవడం నిరుద్యోగుల పాలిట శాపంగా మారుతోంది దేశంలో యువత బిఏ లు, బిటెక్లు చదివిన వారు కూడా ఉపాధి హామీ పథకంలోని గ్రామీణ జీవన విధానంలో దినసరి కూలీలుగా మారిపోవడం చూస్తున్నాం. నిజానికి బ్యాంకులు వీరికి చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకోవటానికి కూడా వీరికి లోన్లు ఇవ్వటం లేదు. వీరు ఆన్లైన్ యాప్లలో లోన్లలకు అలవాటు పడుతున్నారు. జీవన సంక్షోభానికి గురి అవుతున్నారు. వివాహాలు కావడం లేదు. గ్రామంలో జీవించే పరిస్థితులు వీరికి మృగ్యమై జీవన సంక్షోభంలోకి వెళు తున్నారు. జీవితంలో ఉద్యోగం లేక, ఉపాధి లేక, ఆర్థిక ఆసరా లేక నిర్వేదానికి గురై, దురలవాట్లకు, వ్యసనాలకు లోనవుతున్నారు. ఇటువంటి వారు ఆర్థిక సంక్షోభంలో ఇరుక్కోవడానికి సంబంధించిన రుణ యాప్ దోపిడీని అరికట్టకపోతే బతుకుదెరువు, కుటుంబ పోషణల కొరకు యాప్ ల ద్వారా తీసుకుంటున్న రుణాలు యువత పాలిట యమపాశాలుగా మారక తప్పదన్న వాస్తవాన్ని పాలకులు గుర్తించాలని సామాజిక వేత్తలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాల్సిందే..

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**చేవెళ్ల, జనవరి 28(నినాదం న్యూస్):** ఎర్ర జెండాను చూస్తే నిరుపేదలు హత్తుకుంటారు అదే ఎర్రజెండాను చూస్తే భూస్వాములు దోపిడి దారులు బెదురుకుంటారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె రామస్వామి అధ్యక్షతన జరిగినచేవెళ్ల నియోజకవర్గం సిపిఐ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎర్ర జెండా భారత గడ్డపై 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 వసంతాలోకి అడుగుపెడుతున్న ఏకైక జెండా ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీ అని ఆయన కొనియాడారు కమ్యూనిస్టులకు అధికారం లేకపోయినా పదవులు లేకపోయినా ఆర్థిక ఇబ్బందులు ఎదురైన ప్రజల కోసం ప్రాణ త్యాగాలు చేసిన గొప్ప సిద్ధాంతం కమ్యూనిజం అని ఆయన కొనియాడారు కమ్యూనిజం సిద్ధాంతంతో అనేక దేశాలలో సోషలిస్టు రాజ్యాలు ఏర్పడినాయని దోపిడి కోటలను కూల్చి పేదల రాజ్యాన్ని నిర్మించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అని ఆయన అన్నారు భూస్వాములు పెట్టుబడిదారులు దగా కోర్లు భూ దందాలు చేసే వారి పట్ల సింహ స్వప్నంగా ఉండే కమ్యూనిస్టు పార్టీ పేదల కన్నీళ్లు తురచడానికి భారత గడ్డపై ఏర్పడిందని ఆయన అన్నారు.

భూమి కోసం భుక్తి కోసం పేదల విముక్తికై నాడే నిజాం రాజుకు వ్యతిరేకంగా బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా నిలిచి పోరాడిన ఎర్రజెండా ఏనాడు ప్రభుత్వాలకు రాజీ పడలేని గొప్ప సిద్ధాంతం కమ్యూనిజం అని ఆయన అన్నారు. ఎర్రజెండా పేదలకు అండ దండ ఎర్రజెండానే లేకపోతే భూస్వాములు పెట్టుబడిదారులు ఈ బడుగు జీవులను బ్రతకనిచ్చేవారు కాదని ఎర్రజెండా భారత గడ్డపై ఏర్పడిన తర్వాతనే సామ్రాజ్యవాదులను రాజరిక వ్యవస్థలను దోపిడీని కులదొసి కార్మికులకు పేదలకు హక్కులను సాధించిన గొప్ప పార్టీకమ్యూనిస్టు పార్టీ గుర్తు చేశారు అసెంబ్లీలో పేదల కార్మికుల సమస్యలను ప్రస్తావించే కమ్యూనిస్టు పార్టీ తరపున గెలిచిన నేను మాత్రమే మాట్లాడుతున్నాను అని మిగతా సభ్యులంతా రాజకీయాలు పరస్పర ఆరోపణలకు కాలయాపన చేస్తున్నారని ప్రజల సమస్యలను సమగ్రంగా చర్చించి పరిష్కరించడంలో గత ప్రభుత్వం విఫలమైందని రేవంత్ రెడ్డి ప్రభుత్వమైన పేదల సమస్యలు పరిష్కరించడానికి చొరవ చూపాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోతు రవీంద్ర చారి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం సామిడి శేఖర్ రెడ్డి టి రామకృష్ణ చేవెళ్ల సిపిఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ షాబాద్ మండల కార్యదర్శి ఎన్ జంగయ్య శంకర్పల్లి మండల కార్యదర్శి పి సుధీర్ నాయకులు ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ కే చందు యాదవ్ రైతు సంఘం నాయకుడు సుధాకర్ గౌడ్ బికేఎంయు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య ప్రజానాట్యమండలి నాయకుడు సుభాన్ రెడ్డిమహిళా సంఘం జిల్లా కార్యవర్గ నిర్వాహక అధ్యక్షులు మంజుల ఇన్సాబ్ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షుడు మక్బూల్ ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ బిఓసి జిల్లా నాయకుడు ప్రభాకర్ గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్ మరియు ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుగురు పేకాటరాయిలు అరెస్ట్

**కోదాడ, జనవరి 28 (నినాదం న్యూస్):** పేకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకున్నట్లు పట్టణ సిఐ రాము తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం కోదాడ పట్టణంలోని కటకమ్మగూడెం రోడ్డులో గల పేకాట స్థావరంపై దాడి చేసి ఏడుగురు వ్యక్తులు గాంధీనగర్ కు చెందిన వారు బత్తుల శంకర్, బత్తుల శివకృష్ణ, చింతల రంగారావు, శ్రీనివాస్ నగర్‌కు చెందిన బడే లక్ష్మీనారాయణ, శ్రీమన్నారాయణ కాలనీ కి చెందిన తమ్మిశెట్టి రవితేజ, గరిడేపల్లి వెంకన్న, గుంజే పిచ్చయ్య పటు కున్నారు . మూడు మొబైల్ ఫోన్లు నగదు3,130 రూపాయలను స్వాధీ నం చేసుకుని, ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లుగా సీఐ తెలిపారు.

# గుడుంబా స్థావరాలపై దాడులు

## : పలువురుపై కేసులు నమోదు



**మహేశ్వరం, జనవరి 28 (నినాదం న్యూస్) :** అమన గల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అమన గల్ మాడుగుల కడ్తల్ తల కొండపల్లి నాలుగు మండలాల్లో మంగళవారం ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డ్రగ్స్ రహిత మత్తు పదార్థాల రహిత గుడుంబా రహిత చేయుటలో భాగంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ టీం ఉదయం విశ్వసనీయ సమాచారంతో దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ పోలీస్ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో చెట్లు తండాలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ మొత్తం దాడుల్లో ఐదు కేసులు అయినట్లు సమాచారం. మొత్తం ఎనిమిది లీటర్ల సారాయిని సీజ్ చేయడం జరిగింది 200లీటర్ల బెల్లం పానకంలో ధ్వంసం చేయడం జరిగింది. అందులో భాగంగా 25 కేజీల బెల్లం సీజ్ చేయడం జరిగింది. ఈ దాడుల్లో ఎస్సై అరుణ్ కుమార్, శంకర్ హెడ్ కానిస్టేబుల్ దశరథ్ బాబు సురేష్ బాబు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**కొడంగల్ నినాదం :** అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టివేసి కేసునమోదు చేసినట్లు బొంరాస్ ఎస్సై రవూఫ్ తెలిపారు.మంగళవారం ఉదయం 3 గంటల సమయం లో దేవనూర్ గ్రామం నుంచి వడిచర్ల గ్రామానికి ఇసుక తరలిస్తుండగా పసిగట్టిన పోలీసులు ఇసుక ట్రాక్టర్ ను పోలీసు స్టేషన్ కి తీసుకెళ్లి, ఇసుక ట్రాక్టర్ నడుపుతున్న పి.కాశిం పై కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# లారీ డ్రైవర్ కోర్టుకు రిమాండ్



**చౌటుప్పల్, జనవరి27 (నినాదం న్యూస్):** నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ కోదూరు రవీందర్‌ను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు సీఐ మన్మథ కుమార్ తెలిపారు. ఈనెల 24న చౌటుప్పల్ పరిధిలోని ప్రతిష్ట కంపెనీ దగ్గర రోడ్ మీద అతివేగంగా,అజాగ్రత్తగా లారి నడిపి ,బైకుపై వెళ్తున్న రామన్నపేట మండలం తుమ్మల గూడెం గ్రామానికి చెందిన భాను ప్రసాద్, చందులు గాయపడ్డారు. అతిగా మద్యం సేవించి ఈ ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను కోర్టుకు రిమాండ్ చేసినట్లు తెలిపారు. రోడ్ల పై వాహనాలు నడుపు డ్రైవర్లు ఎవ్వరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ఇందుకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించినట్లయితే పోలీస్ శాఖ చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని సీఐ హెచ్చరించారు.

# ఒలంపియాడ్‌లో జాతీయస్థాయి ర్యాంకులు సాధించిన ఆల్ఫోర్స్ విద్యార్థులు




**కరీంనగర్, జనవరి 28(నినాదం న్యూస్) :** విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండి వివిధ విషయాల పట్ల ముఖ్యంగా గణితం సైన్స్ లోని విషయాలను చాలా సమగ్రంగా తెలియపరచి వాటిలో సృజనాత్మకతను పెంపొందించడానికి చిత్రలేఖనాన్ని ఉపయోగించు కోవాలని మరో చరిత్ర ద్వారా వివిధ అంశాలను చాలా సులభంగా గుర్తు పెట్టుకోగలుగుతామని తద్వారా విజయాలను చాలా సునాయానంగా సాధించవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో విద్యార్థులు చింతన ప్రకాశన్ వివిధ ఒలంపియాడ్లలో జాతీయస్థాయి ర్యాంకులను సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు గణితం సైన్స్ లోని విషయాలను చాలా విశ్లేషణాత్మకంగా బోధించడమే కాకుండా వాటిలోని విషయాలను చాలా ప్రయోగా త్మకంగా విస్తృత్వంగా తెలపాల్సిన అవసరం ఎంతగానో ఉందని గుర్తు చేస్తూ ప్రతి విద్యార్థి కూడా పుస్తకాలలోని విషయాలను చాలా గొప్పగా స్ఫూర్తిదాయకంగా నేర్చుకొని పట్టుసాధించడమే కాకుండా వివిధ స్థాయిలో నిర్వహించబడి నటువంటి పోటీ పరీక్షలలో సైతం పాల్గొని ఖ్యాతి గడించాలని సూచించారు.విద్యార్థులు వారి తల్లిదండ్రులు అనుసరించినటువంటి మార్గాలను పాటించి వాటిలో విజయాలను చాలా గొప్పగా సాధించి మంచి పేరు సంపాదించుకోవాలని సూచిస్తూ ఇటీవల కాలంలో కర్ణాటకకు చెందిన ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన చింతన ప్రకాశన్ వారు నిర్వహించినటువంటి మ్యాథ్, సైన్స్ మరియు చిత్రలేఖనం ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు సైన్స్ ఒలంపియాడ్: యన్. వినాయక్ 7వ తరగతి రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి ర్యాంకులు సాధించి అద్భుతమైన ప్రతిభను కనబరచడమే కాకుండా జాతీయ స్థాయిలో ప్రశంసనీయమైన ర్యాంకులు సాధించి పాఠశాల కీర్తిని చాటారని ప్రశంసిస్తూ రానున్నటువంటి రోజుల్లో మరిన్ని అద్భుత విజయాలు నమోదు చేసి తెలంగాణ రాష్ట్రానికి వన్నె తేవాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రాండ్ టెస్టును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**- ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు**

**కోదాడ, జనవరి 28(నినాదం న్యూస్) :** సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ సూచనలతో కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తారీఖున పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల ఆవరణలో పదవ తరగతి విద్యార్థులకు గ్రాండ్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు, ప్రతి విద్యార్థి ఈ గ్రాండ్ టెస్ట్ లో పాల్గొనాలని కోరారు. ఈ గ్రాండ్ టెస్టుకు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు చేయూతను అందించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. ఈ టెస్టులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి బహుమతి 5,016, రెండవ బహుమతి 3,016, మూడవ బహుమతి 2,016 అందజేయనున్నట్లుగా తెలిపారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం అభినందనీయం

**- తెల్ల బండ తండ మాజీ 5వ వార్డ్ మెంబర్, యువకులు**

**కోదాడ/అనంతగిరి, జనవరి 28 (నినాదం న్యూస్):** కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా అనంతగిరి మండల వాసి సీనియర్ జర్నలిస్ట్ కొలిచలం నరేష్ ఎన్నిక కావడం నిజంగా అభినందనీయమని అనంతగిరి మండలం వసంతాపురం ఆవాస గ్రామమైన తెల్ల బండ గ్రామానికి చెందిన మాజీ 5వ వార్డ్ మెంబర్ జ్యోతి రామ్మూర్తి అన్నారు.మండల కేంద్రంలో మంగళవారం కొలిచలం నరేష్ ను అదే గ్రామానికి చెందిన యువకులతో కలిసి సన్మానించారు. ప్రజా సమస్యలపై అక్షర పోరాటం చేస్తున్న నరేష్ భవిష్యత్తులో మరిన్ని పదవులను ఆకాంక్షించాలని ఈ



# బండి.. బీజేపీ భావజాలం ఉంటేనే అవార్డు ఇస్తారా

**- యువజన అధ్యక్షుడు అశోక్ యాదవ్**

**నూతనకల్ జనవరి 28 నినాదం న్యూస్ :** కేంద్ర మంత్రి బండి సంజయ్ వాక్యాలకు నిరసనగా కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో దిష్టిబొమ్మను కాంగ్రెస్ శ్రేణులు దగ్ధం చేశారు. తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలకు ఇందిరమ్మ పేరు పెడితే తప్పేంటని.. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన వ్యక్తిని పద్మ అవార్డులకు ప్రతిపాదిస్తే తప్పా నక్సలైట్ భావజాలం అయితే అవార్డులు ఇవ్వరా మవోయిస్టులకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్ ఇవ్వచ్చు కానీ పద్మా అవార్డులకు పనికిరారా గద్దర్ అన్న అణగారిన వర్గాల కోసం పోరాటం చేసిన వ్యక్తి.. బిజెపి గొంతు పలికిన వారికి ఇకపై అన్ని అన్నట్టు బండి సంజయ్ మాటలు ఉన్నాయని విమర్శించారు.



చంద్రారెడ్డి,సాగర్, వెంకటయ్య, మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, కోటిరెడ్డి, సైదులు, శ్రీధర్ నాయక్, మోహన్ నాయక్, అశోక్, కాంగ్రెస్ పార్టీ తదితర నాయకులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకై గొంతు ఎత్తుదాం

**- ఖానాపురం ఎమ్మార్పీఎస్ నాయకులు**



**కోదాడ/అనంతగిరి,జనవరి 28(నినాదం న్యూస్):** వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7 న లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమం విజయవంతానికి ప్రతి మాదిగ జర్నలిస్టు హైదరాబాద్ కు తరలిరావాలని అనంతగిరి మండలం ఖానాపురం ఎంఆర్పిఎస్ నాయకులు పేర్కొన్నారు. గత కొన్ని ఏండ్లుగా ఏబిసిడి వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం చేసిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు రావడం పట్ల తమ హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం రాత్రి ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్గీకరణ అమలు కొరకు జరుగుతున్న ఈ సమరంలో పాల్గొనేందుకు హైదరాబాదుకు ఫిబ్రవరి 7ను తరలి వెళ్తున్నామని తెలిపారు. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఎస్సీలు సైతం ఈ కార్యక్రమానికి కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సోమపంగు నాగేశ్వరరావు ,బండ్ల శ్రీను, సోమపంగు మోహన్ రావు, సోమపంగు జమీన్, సోమపాంగు చిన్న వీరయ్య, బండ్ల భాస్కర్, సోమపంగు సహదేవ, సోమపంగు రవి, ఇశ్రాయిల్, సుధాకర్, శ్రవణ్, సుందర్ రావు, సందీప్, రమేష్, మోసయ్య, చార్లెస్, మధు ,బాబు అన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి**



**కోదాడ/అనంతగిరి, జనవరి 28(నినాదం న్యూస్) :** గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధికి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కృషి చేస్తున్నారని అనంతగిరి మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శాసనసభ్యులు పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు గొండ్రియల గ్రామంలో ఎన్ ఆర్ జీఎస్ నిధుల నుండి ఐదు లక్షలతో సీసీ రహదారులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందినప్పుడే ప్రజల జీవనశైలి మారుతుందన్నారు. పనులను నాణ్యతతో పూర్తి చేయాలని నాయకులకు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, సహకార సంఘం మాజీ చైర్మన్ బుర్ర నర్సిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొట్టే ముక్కుల బాబురావు, దేవాలయం చైర్మన్ ఏటుకూరి రమేష్, మండల యూత్ అధ్యక్షులు మాగి నరేష్ గ్రామ సీనియర్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజం కోసం విద్యార్థులు సమరశీల పోరాటాలు చేయాలి

**- జార్జ్ రెడ్డి మిత్రులు, మాజీ రాష్ట్ర అధ్యక్షులు ప్రదీప్**




**ఖమ్మం, జనవరి28 (నినాదం న్యూస్):** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలోల విలీన సభ ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నుండి జడ్పీ సెంటర్ వరకు వేలాది మంది విద్యార్థులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జార్జిరెడ్డి మిత్రులు ప్రదీప్ మాట్లాడుతూ పోరాటాల నేపథ్యం ఉన్న ఖమ్మం జిల్లా కేంద్రంగా ఈ విలీనం అవ్వడం చారిత్రాత్మకం అన్నారు. గత 50 సంవత్సరాలుగా విద్యార్థుల హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఎంతోమంది విద్యార్థులు ఈ సంస్థ కోసం తమ ప్రాణాలని తృణప్రాయంగా అర్పించారన్నారు. ఈ ఐక్యత బలమైన పోరాటాలు చేయడానికి, ఆశయాలు లక్ష్యాలైన శాస్త్రీ విద్యా సమజం నూతన ప్రజాస్వామి విప్లవం కోసం పోరాటం చేయడం కోసం తోడ్పాటున అందిస్తుందన్నారు. దేశంలో నరేంద్ర మోదీ నాయకత్వంలో మోదీ ప్రభుత్వం మతోన్మాద ఫాసిస్టు విధానాలను అవలంబిస్తుందన్నారు. 70 దేశ సంపద ఒక శాతం ఉన్న పెట్టుబడిదారులు అయినా ఆదాని అంబానీ లు దోచుకుంటున్నారన్నారు. వేల కోట్ల రూపాయలను వారికి రుణమాఫీలు ప్రకటిస్తూ పేద ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నారన్నారు. సామాజిక, సంస్కృతిక,ఆర్థిక రంగాల్లో అసమానతలు తారాస్థాయికి చేరాయి అన్నారు. అసమానతల సమాజంపై విద్యార్థులు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు.దేశంలో ఇప్పటికే నిరుద్యోగం అవిద్య అనారోగ్యం పెరిగిపోతున్నాయన్నారు. దీనికి తోడు మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానంతో పేద ప్రజలకు ఉన్నత విద్యను దూరం చేయడానికి మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. యూజీసీ నియమ నిబంధనలను తమకు అనుకూలంగా మార్చుకొని ప్రతిష్టాత్మక యూనివర్సిటీలను తమ చెప్పు చేతుల్లో పెట్టుకోవడానికి కుట్ర చేస్తుందన్నారు. ఇది యూనివర్సిటీలో స్వయం ప్రతిపత్తిని దెబ్బతీయటమే అన్నారు. రాష్ట్రంలో రెండు విప్లవ విద్యార్థి సంఘాలు ఐక్యమవడం మంచి పరిణామం అన్నారు. ఈ స్ఫూర్తితో బలమైన పోరాటాలను నిర్మించాలన్నారు.

జాతీయ ఉపాధ్యక్షులు ఎస్ వెంకటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు %ూ%. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక స్పృహని కలియుండాలన్నారు. సమిష్టి తత్వాన్ని అలవర్చుకోవాలని సమాజంలో వస్తున్న మార్పులను నిశితంగా గమనించాలన్నారు. విద్యార్థి వ్యతిరేక విధానాలకి వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర ప్రసాద్, శ్రీపాద శ్రీహరి లాంటి విద్యార్థి రత్నాల వారసత్వాన్ని పునికిపుచ్చుకోవాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 14 నెలలుగా అధికారాన్ని కొనసాగిస్తున్నా విద్య రంగాన్ని గాడిలో పెట్టలేదన్నారు. విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించకపోవడం శోషనీయమన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ నాయకులు వేణు, పౌర హక్కుల సంఘం నాయకులు పి.విప్లవ కుమార్, టిపిటిఎఫ్ నాయకులు బాబురావు, కట్టా శేఖర్, చిర్రా రవి, పూర్ణ, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహేష్, బోనగిరి మధు, ఎస్కే శ్రీకాంత్, పోడపంగి నాగరాజు, రాష్ట్ర నాయకులు మస్తాన్, జన్నారపు రాజేశ్వర్, కిరణ్, శ్రీకాంత్, మంద నవీన్, గౌతమ్, తిరుపతి, చరణ్, శ్రీనివాస్, ప్రణయ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్లు పట్టివేత

**కోదాడ/రూరల్,జనవరి 28(నినాదం న్యూస్):** ఏటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను కోదాడ మండలం కాపుగల్లు గ్రామ శివారులో రూరల్ పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. ఎస్సై అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మంగళవారం ఉదయం సమయంలో అక్రమంగా, దొంగతనంగా ఇసుకను ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హిందుపల్లి నుండి రూరల్ పరిధిలోని కూచిపూడి మీదుగా హుజూర్నగర్ కు ఇసుకను తరలిస్తున్న రెండు టిప్పర్లను కాపుగల్లు గ్రామ శివారులో పట్టుకొని డ్రైవర్లు యానద్రపల్లి అనిల్, జక్కంపూడి నరేష్, ఓనర్లపై కూడా కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత... కేసు నమోదు




**కోదాడ/అనంతగిరి జనవరి 28 (నినాదం న్యూస్):** అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. మంగళవారం అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... జగ్గయ్యపేట మండలం మల్కాపురం గ్రామానికి చెందిన బోయని నాగరాజు, భూక్య రమేష్ లు వారి ఓనర్లు ఆంబాజి పుల్లారావు, అంబాజీ నాగేంద్రబాబు ఆదేశాల మేరకు తమ యొక్క ట్రాక్టర్లలో, మున్నేరు వాగు నుండి ఇసుకను తరలిస్తుండగా అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని తమ్మర గ్రామ శివారులో రెండు ట్రాక్టర్లను పట్టుకొని, ఇద్దరు ఓనర్లతోపాటు ఇద్దరు డ్రైవర్లు పై కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ సభను విజయవంతం చేయండి



**చింతపల్లి, జనవరి28 (నినాదం న్యూస్) :** ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఫిబ్రవరి 7న నిర్వహించనున్న ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అమలుకై లక్ష డబ్బులు వెయ్యి గొంతకల భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వింజమూర్ కృష్ణ మాదిగ,మండల అధ్యక్షులు కొడుదూటి లక్ష్మణ్ మాదిగ లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులుఎర్ర జగన్ , నల్గొండ జిల్లా ప్రచార కార్యదర్శి కుర్మేటి వెంకటరమణ ,మాసని పెద్దయ్య , కొడిదూటి శంకర్ , కంబాలపల్లి రాజు, బుషీపాక శ్రీను, నల్ల సైదులు, అడ్వకేట్ బావుండ్ల పల్లి చెన్నయ్య, దామర రామకృష్ణ, దొంకు శంకర్, వింజమూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

**నూతనకల్ జనవరి 28 నినాదం న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి ఇవ్వడం జరుగుతుందని దానికి అనుగుణంగా పనులు చేపడతామని సమస్యల పరిష్కారానికి అధికారులు సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం లో వివిధ శాఖల అధికారులచే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను త్వరగా పూర్తిచేయాలని కోరారు. విద్యపై జరిగిన సమీక్షలో పదవ తరగతి పరీక్షల్లో ఫలితాలు నూరు శాతం రావాలని ప్రత్యేక ప్రణాళికతో స్పెషల్ క్లాసులు నిర్వహించాలని సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి గర్భిణీ ఓపి సేవల రిజిస్టర్లను పరిశీలించారు. ఈనాటి కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, ఏవో మురళి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఖబర్దార్.. బీసీ కాలనీ జోలికి వస్తే ఊరుకోం

**-పద్మశాలి బీసీ కాలనీలో కబ్జాలపై అధికారులకు కాలనీ వాసుల ఫిర్యాదు**

**-కబ్జాదారుల బెదిరింపులతో బతకలేమంటు మొర**

**-న్యాయం చేయకుంటే నిరాహారదీక్ష చేస్తాం**

**-కమలాపూర్ లో నిరుపేద పద్మశాలి కులస్తుల ఆవేదన**



**జమ్మికుంట, జనవరి 28 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీలోని నిరుపేద పద్మశాలి కులస్తులు రోడ్డెక్కారు. పేదల కోసం ప్రభుత్వం కేటాయించిన భూమిలో ఇండ్లు నిర్మించుకుంటే ఎస్సీ కులానికి చెందిన కొందరు భయభ్రాంతులకు, బెదిరింపులకు పాల్పడుతూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని బీసీ కాలనీ కుటుంబాలంతా కమలాపూర్ పద్మశాలి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దండు కట్టాయి. మంగళవారం కమలాపూర్ పోలీస్ స్టేషన్లో, రెవెన్యూ కార్యాలయంలో సదురు బాధితులపై కంప్లైంట్ చేసి న్యాయం చేయాలని వేడుకున్నారు. బీసీ కాలనీలో 122 మందికి 1987లో ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయిస్తే కమలాపూర్ కు చెందిన పుల్ల రాజ్ కుమార్ (పులి రాజు) తో పాటు మరికొంత మంది కాలనీ వాసులను కొద్ది సంవత్సరాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన భూమిలో ఇండ్లు కట్టుకుంటుంటే మాకు చెందిన భూమి అంటూ ఇంటి నిర్మాణాలు ఆపుతూ ఇబ్బందులకు గురి చేయడంతో పాటు, డబ్బులు డిమాండ్ చేయడంతో కొద్ది సంవత్సరాలుగా అప్పులు చేసి మరి డబ్బులు చెల్లించామని, మహిళలని చూడకుండా దురుసుగా మాట్లాడడంతో పాటు పద్మశాలి కులస్తులను కించపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక అతని ఆగడాలు భరించలేక ఇవాళ మీకు ఫిర్యాదు చేస్తున్నామని, అతని వేధింపులతో ఇక మేము బతకలేమని, మాకు ప్రాణభయం ఉందని వెంటనే పూర్తి స్థాయి విచారణ జరిపించి అతని బాధల నుండి మమ్మల్ని విముక్తి చేయాలని, కబ్జా చేసిన భూములను కాపాడాలని బీసీ కాలనీ కుటుంబాలు ఆఫీసర్లను వేడుకున్నాయి. న్యాయం చేయకుంటే ఇంటిల్లిపాదితో కలిసి నిరాహార దీక్షకు పూనుకుంటా మని మాకు న్యాయం చేయాలని బీసీ కాలనీ వాసులంతా ఆఫీసర్లను కోరుతున్నారు.

# స్వార్థ రాజకీయల కోసం ప్రభుత్వ ఉద్యోగులను బలి చేయద్దు

**కరీంనగర్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి**




**కరీంనగర్, జనవరి 28(నినాదం న్యూస్ ):** ఎక్కడ నలుగురు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాస్వామ్యక వాదులు మేధావులు ప్రొఫెసర్లు గుమిగూడిన అయ్యో మా జిల్లా కలెక్టర్ చేసిన తప్పేమిటి అని గుస, గుసలాడుతున్నారు. రోదిస్తున్నారు ఇంత జరిగినా ఉద్యోగ సంఘ నాయకులుగా మీరు ఏం చేస్తున్నారు అని మమ్ములను ప్రశ్నిస్తున్నారు.అన్ని రాజకీయపక్షాలను ప్రజా ప్రతినిధులను కలుపుకొని ప్రజాసేవే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకుపోయి అనుక్షణం అను నిత్యం రాకెట్ రాడులా తుపాకీ తూటాల స్పందించే బాణంలా ప్రజా సంక్షేమం కోసం జిల్లా అధికారులందరి సమన్వయంతో ఉద్యోగులందరినీ కలుపుకొని ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి సమర్థవంతంగా అమలు చేస్తున్న కరీంనగర్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ చిరునవ్వుతో చీటికలో సమస్యలు పరిష్కరించగల స్తిత ప్రజ్ఞురాలు అలాంటి మా జిల్లా కలెక్టర్ పై అనాలోచితంగా సహనాన్ని కోల్పోయి బాధ్యతగల పదవిలో ఉన్నవారు ఇలా మాట్లాడడం కరీంనగర్ జిల్లా ఉద్యోగులందరినీ బాధించిందని ప్రతి ఉద్యోగి కన్నీరు పెడుతున్నారని మా ఐఏఎస్ లను అధికారులను గాని ఉద్యోగులను గాని ఎవరైనా పరుష పదజాలంతో మాట్లాడిన అవమాన పరిచిన వారికి తగిన బుద్ధి చెబుతామని మా కన్నీటి ఉసురు అంతా మంచిది కాదని పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని మా గౌరవ జిల్లా కలెక్టర్ సహకారంతో ప్రజల్లోకి తీసుకుపోయి సమర్థవంతంగా అమలు చేస్తున్నామని అలాంటి ఉద్యోగులపై మీరు సహనాన్ని కోల్పోయి పరుష పదజాలంతో విరుచుకుపడడం వారికి తగదని ఈ క్రమంలో మా ఉద్యోగులందరూ ఆభద్రతలో భయంతో మా జిల్లా కలెక్టర్ ని ఈ విధంగా మాట్లాడితే .మా సామాన్య ఉద్యోగులకు భద్రత ఎక్కడ ఉంటుందని భయంతో కన్నీరు మున్నీరవుతున్నారు.. మా దేవత లాంటి జిల్లా కలెక్టర్ మనస్సు చివుక్కుమనే విధంగా కళ్లలో కన్నీరు పెట్టించిన ఎవరికైనా, మా ఉద్యోగుల శాపం.తగులుతుందని భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలకి ఎవరు పాల్పడిన మా ఉద్యోగుల ఉసురు తగిలి మట్టి కొట్టుకుపోతారని మా సహనాన్ని పరీక్షించోద్దని మేం తలుచుకుంటే ప్రజలతో మమేకమేకమై ఏ ప్రజాప్రతినిది ఏమి చేస్తున్నాడో సవివరంగా ప్రజలకు వివరించే శక్తి సత్తా మా ఉద్యోగులకు మాత్రమే ఉందని గుర్తుంచుకోండి... రాత్రింబవళ్లు కష్టపడి అలుపెరగకుండా కృషిచేసి ఎన్నో పోటీ పరీక్షలను ఎదుర్కొని ఈరోజు ఐఏఎస్లుగా, ఐపీఎస్లుగా బాధ్యతాయుతమైన ఉద్యోగ ధర్మం నిర్వహిస్తున్నారని ఐఏఎస్లు ఐపీఎస్ లు అంతరాత్మ సాక్షిగా అంతఃకర్ణశుద్ధితో పనిచేస్తున్నారని ఆ విషయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని మా దేవత లాంటి జిల్లా కలెక్టర్ పై మీరు మాట్లాడిన మాటలు విత్ డ్రా చేసుకోవాలని లేని పక్షంలో భవిష్యత్తులో మా మద్దతు మీకు ఉండదని తెలియపరుస్తున్నాం మా కరీంనగర్ జిల్లాలోని దాదాపు 50 వేల మంది ఉద్యోగులం ఉన్నామని టీఎన్జీవోలు టీజీవోలు టీచర్లు పెన్షనర్లు నాలుగో తరగతి ఉద్యోగులు డ్రైవర్సు అంగన్వాడీలు ఆశా వర్కర్లు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎంతోమంది ఉన్నారని ప్రజాస్వామ్య పద్ధతిలోనే వారికి బుద్ధి చెప్పే రోజులు మాకు తెలుసునని కీలు ఏరిగి వాత పెట్టే అవకాశం కూడా ఉందని ఇలాంటి చర్య పురావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతితులపైనే ఉందని తెలిపారు ప్రజలు ప్రభుత్వ ఉద్యోగుల విశ్వాసము ఉన్నంతవరకే మీరు ప్రజాప్రతితులుగా కొనసాగుతారని కానీ మా ప్రభుత్వం ఉద్యోగులు ఈరోజు జూనియర్ అసిస్టెంట్లుగా ఉన్నవాళ్లు రేపు సీనియర్ అసిస్టెంట్లుగా ఏవోలుగా అదేవిధంగా పై స్థాయి అధికారులుగా కొనసాగుతారని మా ఐఏఎస్లు ప్రిన్సిపాల్ సెక్రటరీగా చీఫ్ సెక్రటరీగా కొనసాగుతారని రేపు మీరు ప్రజల విశ్వాసం కోల్పోయిన రోజు మీరు మళ్ళీ వచ్చి మా ఐఏఎస్ లను మా అధికారులను అపాయింట్మెంట్ కోసం ఎదురుచూడాలిసిన పరిస్థితులు వాస్తాయని రాజకీయ నాయకులు,మీ రాజకీయ క్రీడకు మా ఉద్యోగులను బలి చేయవద్దని మా ఉద్యోగుల జోలికి రావద్దని విజ్ఞప్తి చేయుచున్నాము ఇట్టి విషయాన్ని రాష్ట్ర జేఏసి దృష్టి కూడా తీసుకెళ్లడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ నేతలు రాష్ట్ర ఎంప్లాయి జెఏసి చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు టీఎన్జిఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఏం .హుస్సైని (ముజీబ్ ) మాట్లాడుతూ ఇలాంటి చర్యలు మరల పునర్వృత్తం కాకూడదని అలా జరిగితే ఉద్యోగులు అది అధికార పాలక పక్షమైన ప్రతి పక్షమైన ఎలాంటి భేదభావం లేకుండా ఉద్యోగుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు టిజీవో అధ్యక్షులు మడిపేల్లి కాళి చరణ్ కార్యదర్శి అరవింద్ రెడ్డి డిడి నాగరాజు కేంద్ర సంఘం ఉపాధ్యక్షులు నాగుల నరసింహ స్వామి అసోసియేట్ అధ్యక్షులు వోంటేల రవీందర్ రెడ్డి కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ మహిళా జేఏసీ చైర్మన్ శారద డ్రైవర్ల సంఘం అధ్యక్షులు మంజీత్ సింగ్ ఎండి వారిస్ సవాబ్ టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి సుమంత్ రావు తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు కేశవరెడ్డి కార్యదర్శి లింగయ్య నాయకులు సబిత సునీతా విజయ లక్ష్మి మల్క రాజేశ్వరరావు ట్రెజరీ సంఘం ఉద్యోగులు కొండయ్య పంచాయతీ సెక్రటరీల సంఘం అధ్యక్షులు అజయ్ జేడ్పి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ప్రవీణ్ అభిషేక్ గిరిధర్ రావు సత్యం అనీల్ నగేష్ గౌడ్ బోణాల రవి అజయ్ బాలాజీ అంజయ్య రమేష్ వహీస్ పాల్గొన్నారు.

## తారు రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్



**కరీంనగర్, జనవరి 28(నినాదం న్యూస్ ):** కరీంనగర్ రూరల్ మండలం నగునూరు వయా తీగలగుట్టపల్లి మీదుగా రాణిపూర్ వరకు చేపట్టిన ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన తారు రోడ్డు పనులను మంగళవారం రోజున 1వ డివిజన్ కార్పొరేటర్ కోలగాని శ్రీనివాస్ , కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ 2022 సంవత్సరంలో ఇక్కడి రహదారి నిర్మాణం కోసం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ చొరవతో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద దాదాపు 2 కోట్ల 15 లక్షల రూపాయలతో తీగలగుట్టపల్లి మీదుగా రాణిపూర్ వరకు లింకు రోడ్డుకునిధులుమంజూరయ్యాయన్నారు. కానీ కొన్ని అనివార్య కారణాలవల్ల ఈ రోడ్డు పనులు జరగలేదని , ఇటీవల కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ దృష్టికి రహదారి సమస్యను తీసుకువెళ్లి పనులను పున ప్రారంభించాలని విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవతో పనులు ప్రారంభమయ్యాయని, తీగల గుట్టపల్లి నుండి రాణిపూర్ వరకు ఈ తారు రోడ్డు పనులు పూర్తయితే తీగలగుట్టపల్లి ,నగునూరు, రాణిపూర్ ప్రజలకే కాకుండా రానున్న రోజుల్లో కొత్తపల్లి రైల్వే స్టేషన్ జంక్షన్ కు వెళ్లడానికి ప్రజలందరికీ ఈ రోడ్డు సౌకర్యవంతంగా అందుబాటులో ఉంటుందన్నారు. ఇట్టి రోడ్డు నిర్మాణానికి సహకరించిన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కి ఒకటో డివిజన్ తీగలగుట్టపల్లి ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ చెప్పారు.

## సమాచార హక్కు చట్టంతో పారదర్శకత, జవాబుదారీతనం పెరిగింది

**-మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి**



**కోదాడ, జనవరి 28 (నినాదం న్యూస్):** సమాచార హక్కు వికాస సమితి సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు కొదుమూరి దయాకర్ రావు అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్ చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరణ చేశారు. హైద్రాబాద్ లోని మంత్రి నివాస గృహంలో క్యాలండర్ ఆవిష్కరించిన ఆనంతరం మాట్లాడుతూ అవినీతి నిర్మలనలో కొరకు సమాచార హక్కు చట్టంను ప్రజల్లోకి విసృతంగా ప్రచారం చేస్తూన్న వికాస సమితి కృషి అభినందనీయమని ఆన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మేధావులు విద్యావంతులు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. %ఖూూ% పాలనలో గౌరవ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ సమాచార హక్కు చట్టాన్నీ 2005 సంవత్సరంలో అమలులోకి తెచ్చిన తరువాత పాలనలో పారదర్శకత ,జవాబుదారీతనం పెరిగిందని అన్నారు.సమాచార హక్కు చట్టం ద్వారానే అవినీతి నిర్మూలన సాధ్యమవుతుందని , ప్రజా పాలన తో ప్రస్తుత ప్రభుత్వం సమాచార కమిషనర్లను త్వరలో పారదర్శకంగా నియమిస్తుందని ఆన్నారు.క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎట్క హేమలత, వేమిశెట్టి వెంకటేశ్వరరావు. సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చేకూరి శివ, జిల్లా కార్యదర్శి కిన్నెర ఉపేందర్ రావు, కోదాడ నియోజక వర్గ అధ్యక్షుడు పగిడిపల్లి ఏసుపాదం. కోదాడ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి బాజీ, కోశాధికారి పాతకోటి రామారావు, సంతోష్ రోషన్ తదితరులు పాల్గొన్నారు.

# పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ రబ్బర్ స్టాంప్ లా వ్యవహరిస్తుంది..!!!





## -ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్
## ప్రభావిత ప్రాంతాల అభివృద్ధిని ఎనీపీసీ యజమాన్యం విస్మరిస్తుంది

**గోదావరిఖని జనవరి 28 ( నినాదం న్యూస్ ):** ఎన్టీపీసీ ప్రభావిత ప్రాంతాలు అయిన కాశి పల్లి ,మాతంగి కాలనీ,ఎలుకలపల్లి , లక్ష్మీపురం, ఎలకలపల్లి గేట్, గుంటూరుపల్లి, కాశిపెల్లి, కుందనపల్లి, మల్లెలపల్లి, రాజాపురం, మేడిపల్లి, అన్నపూర్ణ కాలనీ, చల్లపల్లి, దుర్గా పల్లి, గోలి వాడ, మల్కాపురం, వీర్లపల్లి, రానాపురం, కన్నాల, బాబుల నాయక్ తండ, జంగాలపల్లి, మొదలగు గ్రామాల ప్రజలు ఎన్టీపీసీ వలన అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఆయా గ్రామాల ప్రజల శ్రేయస్సు కోసం, వారి ఆరోగ్యం కోసం అదేవిధంగా ఆయా గ్రామాల అభివృద్ధికి అవసరమైన సౌకర్యాల కల్పన గురించి ఎమ్మెల్యే మక్కన్ సింగ్ అధికారులకు ఆయా గ్రామాల ప్రజలతో కలిసి తమ అభిప్రాయాలను వెల్లడించారు. జిల్లాలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ లబ్బర్ స్టాంప్ గా వ్యవహరిస్తుంది ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

ప్రభావిత ప్రాంతాల అభివృద్ధిని ఎన్టిపిసి యజమాన్యం విస్మరిస్తుందని అన్నారు.స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు ప్రాధాన్యత కల్పించాలి డిమాండ్ చేసిన ఎమ్మెల్యే కాంట్రాక్ట్ కార్మికుల నియామకాల విషయంలో అవినీతి జరుగుతుంది

కలెక్టర్ ద్వారా ఉద్యోగ నియామకాలు చేపట్టాలి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు.నీరు నిధులు నియమాకాల విషయంలో ఎన్టిపిసి యజమాన్యం పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఎన్టిపిసి అధికారులు ప్రజల పట్ల మర్యాదగా వివరించాలని లేదంటే ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవు అనేసి హెచ్చరించారు. రోడ్లు చెరువులు పట్టణ అభివృద్ధి పనులు సి ఎస్ ఆర్ నిధులు ఖర్చు చేయాలన్నారు. ఎమ్మార్వో కార్యాలయం నుండి కమిషనర్ ఆఫ్ పోలీసు కార్యాలయం వరకు అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్లను పూర్తి చేయాలి.ఎమ్మార్వో కార్యాలయం నుండి ఎన్టీపీసీ మెయిన్ గేట్ వరకు నిరుపయోగంగా ఉన్న 8 హై టెన్షన్ టవర్లును తొలగించాలి. పోలీస్ కమిషనర్ కార్యాలయం మరియు సోలార్ ప్లాంట్ మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో ఒక్క అధునాతన స్టేడియం స్థానిక ప్రజల ఉపయోగార్థం నిర్మించాలి.గోదావరిఖని మరియు గోలివడా సమ్మక్కా జాతర జరిగే అభివృద్ధి చేసి దేవాదాయ శాఖకు అప్పగించాలి. ఎన్టీపీసీ పోలీసు స్టేషన్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ మధ్యలో పెట్రోల్ బాంక్ నిర్మాణం కోసం 100 ఎం %శ% 100 ఎం స్థలాన్ని కేటాయించాలి. ఎన్టీపీసీ ప్రస్తుతం ఉన్న ప్లాంట్లలో మరియు రాబోయే ప్లాంట్లలో స్కిల్డ్, సెమి- స్కిల్డ్, అన్- స్కిల్డ్ క్యాటగిరి లలో 100 శాతం స్థానిక నిరుద్యోగ యువతకు మాత్రమే ఉపాధి కల్పించాలి. కాలుష్యం భారిన పడుతున్న మతాంగి కాలనీ ఇళ్లను తరలించి వారికి పునరావాసం కల్పించాలి. కాంట్రాక్టు ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు అన్ని వసతులతో కూడిన హాస్పిటల్ ను ఏర్పాటు చేసి వైద్య సౌకర్యాలు అందించాలి. కాంట్రాక్టు కార్మికుల మరియు అవుట్ సోర్సింగ్ కార్మికుల కనీస వేతనాలు మరియు అలవెన్స్ లు పెంచాలి.360 కోట్ల రూపాయలు ప్రభావిత డివిజన్ల మరియు గ్రామాలలో మౌలిక వసతుల అభివృద్ధి కొరకు కమ్యూనిటీ హాళ్లు, స్కూల్స్, రోడ్స్, డ్రైనేజీ, నిర్మాణం కోసం నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి. సి.ఎస్ ఆర్ నిధులు కేవలము రామగుండం నియోజకవర్గంలో మాత్రమే ఖర్చు చేయాలి. ఎన్టీపీసీ పోలీసు స్టేషన్ నుండి మార్కెట్ వరకు ఉన్న ఖాళీ స్థలంలో 100 షాప్ ల నిర్మాణం చేపట్టాలి.పైన పేర్కొన్న ప్రధాన డిమాండ్లను పరిశీలించి రామగుండం నియోజకవర్గంలో ఉన్నటువంటి ఎన్టీపీసీ సంస్థ రామగుండం అభివృద్ధికి అండగా ఉండాలని , ఎన్టీపీసీ ప్రభావిత ప్రాంతాల ప్రజల మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రజా అభిప్రాయ సేకరణ జరుగుతున్న ప్రదేశం వద్దకు వెళ్లి తమ అభిప్రాయాలను తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్,ఎన్టీపీసీ ప్రభావిత ప్రజలు, మేయర్ అనిల్ కుమార్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దు..






## -మాదకద్రవ్యాల నిర్మూలన కృషి
## -కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

**కోదాడ/అనంతగిరి జనవరి 28 (నినాదం న్యూస్):** విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి అన్నారు. రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్, గంజాయిల నిర్మూలనపై అనంతగిరి మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో భాగంగా విద్యార్థులను ఉద్దేశిస్తూ డిఎస్పి మాట్లాడుతూ... గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు సేవిస్తే తలెత్తే దుష్పరిణామాలను వివరించారు. జీవితంలో విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని, ఇదే సమయంలో విద్యార్థులు భవిష్యత్‌పై ఒక లక్ష్యం ఏర్పరచుకుని సాధించేందుకు కష్టపడాలన్నారు. చెడు వ్యసనాలకు బానిసకావద్దని, అదే సమయంలో తల్లిదండ్రులు కూడా పిల్లల నడవడికను ప్రతిరోజు గమనించాలన్నారు. చెడు వ్యసనాలకు బానిసగా మారకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. యువత మాదకద్రవ్యాల బారినపడితే వారి భవిష్యత్ నాశనమవుతుందని, కఠిన శిక్షలుంటాయన్నారు. జిల్లాలో గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణా, అమ్మకాలపై నిఘాపెడుతున్నామని అన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు సైతం కచ్చితంగా పాటించాలని, వాహనాలను అతివేగంగా నడుపుతూ ప్రమాదాలకు గురి కావద్దని, సూచించారు. సైబర్ నేరగాళ్ల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని , అపరిచిత వ్యక్తులు బ్యాంక్ సమాచారం అడిగితే ఇవ్వవద్దని అనుమానం వస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, ఎస్సై నవీన్ కుమార్, కళాశాల వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి, ఏవో పాండురంగ ప్రసాద్, భూపతి రావు, ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎంవి శివప్రసాద్, జాతీయ సేవా సంస్థ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు పోలీస్ కళాబృందం ఇంచార్జ్ ఎల్లయ్య అధ్యాపకులు,విద్యార్థుల పాల్గొన్నారు.

## నీ హయాంలో నే
# అంతులేని అవినీతి

- గతం మరిచి మాట్లాడకు
- మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్
- అభివృద్ధి చేసే ఉత్తమ్ దంపతులపై ఆరోపణలు సరికాదు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ/అనంతగిరి, జనవరి 28(నినాదం న్యూస్):** నీ ఐదు సంవత్సరాల పాలనలోనే అంతులేని అవినీతిని నియోజకవర్గ ప్రజలు చూసారని, నాటి రాజుల మాదిరి పన్నులతో నియోజకవర్గ ప్రజలను హింసించిన తీరును భరించలేక ప్రజలు ఓటు అనే ఆయుధంతో ఓడించిన నీ నైజం మారలేదని, మరోసారి ఉత్తమ్ దంపతులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అనంతగిరి మండలం చనుపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అవినీతి మరక అంటని నేత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని అన్నారు. కాంట్రాక్టర్ల వద్ద కమిషన్ తీసుకుంటున్నారంటూ ఉత్తంకుమార్ రెడ్డి పై నువ్వు చేసిన ఆరోపణలు అర్థరహితమైనవి , కమిషన్ల దందాలు నీకు చెల్లుబాటు అవుతాయని అది నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లి అడిగిన నీ గురించి చెబుతారంటూ ఆయన ఎద్దేవా చేశారు. మండలానికి చెందిన వ్యక్తి గతంలో కాంగ్రెస్ పార్టీ తరఫున జడ్పిటిసి అభ్యర్థిగా నిలబడ్డి గెలిచినప్పటికి, అప్పుడు అధికారం ఉందని గెలిచిన అభ్యర్థిని ఓడిపోయినట్లుగా నాటి కలెక్టర్ అమాయ్ కుమార్ తో ప్రకటించి, మేము ధర్నా చేస్తుంటే మమ్మల్ని అడ్డుకొని దొంగ దారిన గెలుపు ప్రకటించుకున్న సంగతి మరిచిపోయావా అన్నారు. దేవుడు ఉన్నాడని నాడు కలెక్టర్ అమయ్ కుమార్ చేసిన తప్పిదం నేడు అవినీతి ఆరోపణలు ఎదుర్కొని కేసులు ఎదుర్కొంటున్న సంగతి గుర్తు చేశారు. మీ ప్రభుత్వం నుండి ఎమ్మెల్యేగా నువ్వు ఉన్న సమయంలోనే మండలంలో 15 సర్పంచులు గెలిచి మా సత్తా ఏంటో చాటామని గుర్తు చేశారు. ఎంపీపీ పదవి సైతం మా పార్టీ మద్దతుతో గెలిచారని ఆ గెలుపే మండలంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న బలం ఏంటో తెలిపిందని, ఇప్పటికీ గ్రామంలో చెక్కుచెదరని నికార్సైన నిబద్ధత కలిగిన కార్యకర్తలు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. అన్ని రకాల అభివృద్ధితో ముందుకు వెళు తున్నామని, ఎక్కడ ఒక్క రూపాయి అవినీతి చేయకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తన ప్రస్థానం కొనసాగిస్తున్నారని అన్నారు. మీలాగా ప్రతి పనికి కమిషన్లు దండుకునే రకం కాదంటూ ఘాటుగా విమర్శించారు..నాటి నీ ప్రభుత్వంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులకు కేసులకు భయపడలేదని ఇప్పుడు ఇంకా భయపడే ప్రసక్తి కూడా లేదంటూ, మరోసారి నిరాధారణమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని, అవసరమైతే గ్రామ గ్రామాన నీ పర్యటలను అడ్డుకుంటామంటూ ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, సహకార సంఘం మాజీ చైర్మన్ బుర్ర నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు బాబు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టేముక్కల బాబురావు, దేవాలయం చైర్మన్ ఏటుకూరి రమేష్, యూత్ మండల యూత్ అధ్యక్షుడు మాగి నరేష్ తదితరులు పాల్గొన్నారు...

# ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర నాగోబా

## పుష్య అమావాస్య నాగోబా కొలువు



నాగోబా జాతర ప్రపంచంలోని అతి పెద్ద గిరిజన జాతరల్లో ఒకటి. రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన నాగో బా జాతరలో సర్పజాతిని పూజించ డమే ఈ పండగ ప్రత్యేకత. ఈ అమావాస్య రోజు తమ ఆరాధ్య దైవమైన నాగోబా (శేష నారాయణ మూర్తి) పురివిప్పి నాట్యమాడు తాడని గిరిజనుల నమ్మకం. అమా వాస్య నాడు సరిగ్గా సాయంత్రం ఏడు గంటల నుంచి రాత్రి పన్నెండు గంటల మధ్య కాలంలో గిరిజన పూజారులకు తమ ఆరాధ్య దైవం ఆదిశేషువు కనిపిస్తాడనీ, వారందిం చే పాలు తాగి ఆశీర్వదించి అదృశ్య మవుతాడని గిరిజనులు విశ్వసి స్తారు. ఆదిమ గిరిజనుల్లో మేస్రం వంశీయుల ఆరాధ్యదైవం నాగోబా గోండుల దేవత. నాగోబా దేవాల యం ఆదిలాబాద్‌కు 40 కిలోమీటర్ల దూరంలో ఇంద్రవెల్లి మండలం ముత్నూర్ దగ్గర కెస్లాపూర్ గ్రామంలో ఉంది. కెస్లాపూర్‌లో జరిగే ఈ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించింది. కెస్లాపూర్ జనాభా 400కు మించదు. కాని పండగ నాడు లక్షలాది మందితో అది జనా రణ్యంగా మారుతుంది. జనవరి 28 నుంచి ఫిబ్రవరి 4 వరకు నిర్ణీత రోజుల పాటు గిరిజ నులు ఈ పండుగ జరుపు కుంటారు. ఏటా పుష్యమాస అమావాస్య రోజున జాతర ప్రారంభ మవుతుంది. నాగోబాను కొలిస్తే పంటలు బాగా పండుతాయని, శాంతి విరాజిల్లుతుందని, రోగాలు మటు మాయమ వుతాయని గిరిజనుల నమ్మకం. నాగోబా చరిత్రను గోండు గిరిజ నులు రకరకాలుగా చెప్పు కుంటారు. పూర్వం మేస్రం కుటుం బానికి చెందిన నాగాయి మోతి రాణికి నాగేంద్రుడు కలలో కనిపించి సర్పం రూపంలో ఆమె గర్భాన జన్మిస్తానని చెప్పాడని, ఆ కల నిజమైందని గోండుల నమ్మకం. సర్పరూపంలోని నాగేంద్రునికి తల్లి అంటే రాణి తన తమ్ముడి కూతురు గౌరీతో వివాహం జరిపించింది. అత్త ఆజ్ఞ మేరకు గౌరీ భర్తను బుట్టలో పెట్టుకొని గోదావరికి ప్రయాణం కాగా, ఒకచోట పాము ఉడుం రూపంలో కనిపించగా ఆ ఊరు ఉడుంపూరైందని చెపుతారు. ఆ తరువాత గౌరి ధర్మపురి వద్ద గోదావరిలో స్నానం చేయడానికి వెళ్లగా ఆమెను చూసి నాగేంద్రుడు మనిషి రూపంలోకి మారాడని, అయితే పేరు ప్రతిష్ఠలు కావాలో, సంప్రదాయం కావాలో తేల్చు కోమ నగా గౌరి సంప్రదాయాలను లెక్క చేయక పోవడంతో తిరిగి పాముగా మారాడని కథ. ఆ తరువాత ఉడుంపూర్ నుంచి గరిమెల వరకు అతనికోసం వెతికిన గౌరి గోదావరి లోనే సత్యవసి గుండంలో కలిసి పోయిందని, నాగేంద్రుడు ఆమె వెంట ఉంచిన ఎద్దు రాయిగా మారిందని భక్తుల విశ్వాసం. ఆ తరువాత పెళ్ళి అయిన ప్రతి జంటకు నాగేంద్రుడి సన్నిధిలో పరిచయం చేయాలని (పేఢికొరి యాక్) చెప్పి నాగేంద్రుడు కెస్లాపూర్ గుట్టల్లోకి వెళ్లిపోయాడని చెప్తుంటారు. అదే కెస్లాపూర్ గ్రామంగా మారి పోయింది. నాగేం ద్రుడు వెళ్లిన గుట్ట వద్ద నాగోబా దేవాలయాన్ని నిర్మిం చారు. ప్రతి ఏటా పుష్ట మాసం అమావాస్య రోజున నాగేంద్రుడు ప్రత్యక్షమ వుతాడని గిరిజనుల నమ్మకం. నాగోబా దేవతకు పూజలు మేస్రం వంశీయులే నిర్వహిస్తారు. మేస్రం వంశం కింద 22 తెగలు వస్తాయి. ఏడుగురు దేవతలను కొలిచే వారంతా మేస్రం వంశీయుల కిందికి వస్తారు. మడావి, మర్సకోల, పుర్క, మేస్రం, వెడ్మ, పంద్రా, పుర్వెత ఇంటి పేర్లు గలవారంతా మేస్రం వంశంలో వస్తారు. వృత్తుల ఆధారంగా 17 శాఖలుగా చీలిన మోస్త్రం వంశస్థులలోని కటోడా దివాకర్ గారికి , ఘాడియా సంకేపాయిలర్ వాడే శాఖల వారు కేస్లాపూర్ జాతరకు 16 రోజుల ముందు పుష్యమాస పౌర్ణమికి ఒక రోజు ముందు తమ కులదైవాన్ని పుష్య అమావాస్య రోజున అభిషేకించడానికి పవిత్ర గోదావరి జలం తేవడానికి కాలినడకన బయలుదేరి వెళతారు. కేస్లాపూర్‌కు సుమారు వంద కిలో మీటర్ల దూరంలో ఉన్న కలమడుగు మండలం సమీపాన ఉన్న గోదావరి నదిలో హస్తమడుగు వరకు అరణ్యం గుండా నడచి వెళ్లి గోదావరి జలం కలశంతో తీసు కుంటారు. హస్తమడుగులో గిరిజనుల పూర్వులు స్నానం చేస్తుండగా నాగదేవత ప్రత్యక్ష మయి దర్శన మయిందనే నమ్మకంతో అక్కడి జలాన్ని పవిత్ర జలంగా గిరిజనులు భావిస్తుం టారు. పుష్య పౌర్ణమినాడు మేస్రం వంశీయులు 20 మంది గిరిజనులు వెంటరాగా కొత్త కుండలతో కడెం మండలం లోని గొడిసిర్యాల పరిసర ప్రాంతాల్లో ప్రవహిస్తున్న గోదావరి జలాన్ని తీసుకు వచ్చేందుకు బయలు దేరుతారు. దీంతో జాతర ప్రారంభమైనట్టే. ఆ జలాన్ని తీసుకు రావడానికి కెస్లాపూర్ నుంచి గోదావరి దాకా కాలినడకన 80 కిలోమీటర్లు వెళ్తారు. కెస్లాపూర్ చేరుకొని జాతర ప్రాంగణంలోని గిరిజనులు చెప్పుకునే ప్రాశస్త్యం గల మర్రి చెట్టు కింద విడిది చేసి అమావాస్య రోజు రాత్రి నాగోబాకు కొత్త కుండల్లో గోదావరి నుంచి తెచ్చిన నీళ్లతో అభిషేకం చేస్తారు. తరువాతే క్షీరాభిషేకం చేసి గిరిజన ఆచారాల మేరకు పూజలు నిర్వహిస్తారు. జాతరకు వచ్చే మేస్రం వంశీయులు వేలాది మంది ఉన్నా వారు వంట చేసుకునేది మాత్రం 22 పొయ్యిల మీదే. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రహరీ గోడ లోపల, గోడకు చుట్టూ దీపాలు వెలిగించేందుకు ప్రత్యేక అరలు (దుగుడు) ఉన్నాయి. ఆ దీపాల కాంతుల వెలుగులో 22 పొయ్యిల్లో మేస్రం వంశీయుల వంతుల వారిగా వంటలు చేసుకుంటారు. మిగితా జాతుల వారు ఎక్కడైనా వంట చేసుకోవచ్చు. ఇచ్చోడ మండలం సిరికొండలోని గుగ్గిల్ల వంశీయులు మాత్రమే నాగోబా కోసం కుండలు తయారు చేయడం ఆచారంగా వస్తోంది. పుష్యమాసంలో నెలవంక కనిపించిన తరువాత మెస్రం వంశీయులు ఎడ్ల బండ్లలో సిరికొండకు వస్తారు. అక్కడి గుగ్గిల్ల వంశస్థుడైన కుమ్మరి ఇళ్ళకు వెళ్లి, కుండలు తయారు చేయాలని కోరుతారు. వంటల కోసం రెండు పెద్ద కుండలు, (కాగులు), వాటిపై కప్పిపెట్టేందుకు పాత్ర (చిప్పలు), దీపాంతలు, నీటికుండలు కలిపి తయారీకి ఆర్డర్ ఇస్తారు. మేస్రం వంశీయులు ఈ కుండల్లోనే గంగా జలాన్ని తీసుకురావడమే కాకుండా, వంట చేసి జాతరలో భక్తులకు భోజనం పెడతారు. కేస్లాపూర్‌కు ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని ఇంద్రవెల్లిలో ఆగి, అక్కడ వెలిసిన ఇంద్రాదేవికి సామూహికంగా పూజలు జరుపుతారు. ఇక్కడి నుంచి కేస్లాపూర్ చేరి ఆలయానికి కొద్ది దూరంలో ఉన్న మర్రిచెట్టు కింద నాలుగు రాత్రులు, ఒక పాకలో మూడు రాత్రులు సామూహిక పూజలు జరిపి కేస్లాపూర్ మందిరానికి వాయిద్యాలతో ఊరే గిస్తూ తెచ్చి ఆలయం వద్ద ఉన్న మర్రి చెట్టుపై పవిత్ర జలకలశం భద్రపరిచి, పది కిలోమీటర్ల దూరం లోని సిరికొండ చేరుకుంటారు. సరిగ్గా పుష్య అమావాస్య రోజున కలశం భద్ర పరిచిన మర్రిచెట్టు దగ్గర బావినీరు మట్టి కలిపి ఒక పుట్టను తయారు చేసి ఆలయం పక్కన ఉన్న పూల మందిరాన్ని ఆ మట్టితో అలికి అమావాస్య అర్ధ రాత్రి కలశంలో ఉన్న జలంతో ఆలయంలో ఉన్న నాగదేవతను అభిషేకిస్తారు. గోదావరి నదినుంచి తెచ్చిన జలంతో నాగోబా విగ్రహాన్ని శుభ్ర పరుస్తారు. ఆలయాన్నంతా శుద్ధి చేస్తారు. బాజా భజంత్రీలతో ఆలయ ప్రాంగణంలో పూజా కార్య క్రమాలకు నిర్వహిస్తారు. ప్రత్యేక పూజ సమయంలో మొలకెత్తిన నవ ధాన్యాలను తెస్తారు. ఒక రాగి చెంబులో పాలను తీసుకుంటారు. నవ ధాన్యాలు, మొలకలు, పాలు అన్నిటికీ ఒక కొత్త రుమాలుతో కప్పి పుట్టపైన ఉంచుతారు. పుట్టమీది రుమాలు 'పైకెత్తినట్లు' కనిపిస్తే పూజా కార్యక్రమాలను ఆరం భిస్తారు. ఇప్పటికీ నాగ దేవుడు రాగి చెంబులోని పాలు తాగు తాడనే విశ్వాసం వారిలో ఉంది. మెస్రం వంశస్థుల్లో వివాహమైన నూతన వధువులను తప్పక కేస్లాపూర్‌లో నాగోబా దేవుని వద్దకు తీసుకెళతారు. ఆమె చేత ఆ దేవునికి పూజ చేయించి వధువును పరిచయం చేస్తారు. దీన్నే 'భేటింగ్ కీయ్‌వాల్' అంటారు. వధువులు ఇంటి నుంచి ఎడ్లబండి వెనుక వెదురు బుట్టలో పూజ సామాగ్రిని ఉంచుకుని, కాలినడకన బయలు దేరతారు. కేస్లాపూర్‌లోని నాగోబా గుడిని చేరుకుంటారు. పరిచయం చేయాల్సిన వధువులను 'భేటి కొరియాడ్' అని పిలుస్తారు. పూజలకు ముందు నాగోబా దేవుని దగ్గరకు వారిని తీసుకెళ్లి పరిచయం చేస్తారు. అక్కడి నుంచి శ్యాంపూర్ లోని (బోడుందేవ్) జాతర అయ్యాక ఎవరి గృహాలకు వాళ్లు వెళతారు. గతంలో మారుమూల గ్రామాలకు ఎలాంటి సౌకర్యాలు లేవు. నాగరి కులంటేనే ఆదివాసులు పరుగెత్తే వారు. గిరిజనుల వద్దకు అధికారు లెవరు వెళ్లేవారు కాదు. అప్పుడే భూమి కోసం, విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి కొమురం భీం మరణించాడు. ఈ సంఘటనతో ఉలిక్కిపడ్డ నిజాం ప్రభువులు గిరిజన ప్రాంతాల పరిస్థి తులు, గిరిజనుల స్థితిగతులపై అధ్యయనం చేసేందుకు ప్రముఖ మానవ పరిణామ శాస్త్రవేత్త ప్రొఫెసర్ హైమన్‌డార్ఫ్ ను ఆదిలాబాద్ జిల్లాకు పంపగా, కొండలు, కోనలు దాటి వచ్చే గిరిజనుల సమస్యలను తెలుసు కొని పరిష్కరించేందుకు జాతరలో దర్బార్‌ను ప్రొఫెసర్ 1942లో మొదట నిర్వహించాడు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నారు. జాతర చివరి రోజున జరిగే ఈ దర్బార్‌కు గిరిజన పెద్దలు, తెగల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతూ ఉంటారు. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు హాజరై మొక్కులు తీర్చుకుంటారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి మండలం కెస్లాపూర్‌లో జనవరి 28 నుంచి 8 రోజుల వరకు నిర్వహించ నున్నారు. మెస్రం వంశీయుల పీఠాధిపతి వెంకట్‌రావ్ పటేల్, పెద్దలు చిన్ను పటేల్ ఆధ్వర్యంలో సంప్రదాయ పూజలు, కార్యక్ర మాలు, మెస్రం వంశీయులు నిర్వహించే మహా పూజలతో పాటు రోజువారీ కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# రమణీయం కూడవెల్లి రామలింగేశ్వర జాతర

కూడవెల్లి వాగు ఒడ్డున వెలసిన శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ జాతర శు క్రవారం నుంచి ప్రారంభం కానుంది. నాలుగు రోజుల పాటు ఈ జాతర అంగరంగ వైభవంగా సాగనుంది. 'కూడవెల్లి చూడని బ్రతుకు.. కుక్క బ్రతుకు' అని ఇక్కడి వాసుల నానుడి. అంటే ఈ జాతర ఎంత ప్రాముఖ్య తను సంతరించుకున్నదో అర్థమౌతుంది. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కూడవెల్లి జాతర ప్రతి ఏటా మాఘ మాసంలో జరుగుతుంది. ఈ జాతరకు మన రాష్ట్రం నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో వచ్చి దర్శించుకుంటారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం, రామేశ్వరంపల్లి గ్రామాల మధ్య వెలిసిన ఈ ఆలయం అద్భుత శైవక్షేత్రంగా విరాజిల్లుతోంది.మెదక్ సిద్దిపేట రాజీవ్ రహదారి మీదుగా మిరుదొడ్డి మండలం అక్బర్ పేట చౌరస్తా నుంచి కిలోమీటర్ పరిధిలో ఈ కూడవెల్లి శైవక్షేత్రం కొలువై ఉంది. జాతీయ రహదారి 44 నుంచి 35 కిలోమీటర్ల పరిధిలో కలదు. జాతర సమయంలో సిద్దిపేట జిల్లా కేంద్రం నుంచి ఆర్టీసీ స్పెషల్ బస్సులు నడుపుతోంది. ఈనెల 29 నుంచి 31 వరకు జాతర కొనసాగనుంది. ప్రతిరోజు ఉదయం 4 గంటలకు పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. ఉదయం రుద్రాభిషేకం, రుద్రపారాయణం, అ నిర్వహిస్తారు. కూడవెల్లి మెదక్ సిద్దిపేట రాజీవ్ రహదారి మీదుగా మిరుదొడ్డి మండలం అక్బర్ పేట చౌరస్తా నుంచి కిలోమీటర్ పరిధిలో ఈ కూడవెల్లి శైవక్షేత్రం కొలువై ఉంది. పురాణాల ప్రకారం,శ్రీరాముడు రావణ సంహరణ అనంతరం సీత, లక్ష్మణుడు, హనుమంతుడితో కలిసి అయో ధ్యకు బయలుదేరారు. రావణున్ని చంపినందుకు బ్రహ్మహత్యా పాతకాన్ని నివారించుకోవాలని శ్రీరామునికి అగస్త్య మహాముని సూచించారు. పుష్య అమావాస్య రోజున కూడవెల్లి వాగులో స్నానం ఆచరించి శివారాధన చేయాలని సంకల్పిస్తాడు. కాశీ నుంచి శివలింగాన్ని తేవాలంటూ హనుమం తుడికి రాముడు చెబుతాడు. హనుమంతుడు వచ్చే లోపు అమావాస్య దాటిపోతుందని భావించి వాగులోని ఇసుకతో రాముడు శివలింగాన్ని చేస్తాడు. అంతలోనే కాశీ నుంచి శివలింగాన్ని హనుమంతుడు తెస్తాడు. ఆ రెండింటికీ పూజలు చేస్తారు. అప్పటి నుంచి ఆ రెండు శివలింగాలకు పూజలు చేయడం ప్రారంభించారు. దేవుళ్లందరూ ఒకే చోట ఈ ప్రాంతం సకల ఆలయాలకు నిలయం. భక్తాంజనేయ, దాసాంజనేయ, వేణుగోపాలస్వామి, సంగమేశ్వరస్వామి, పార్వతీదేవి, గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, వీరభద్రస్వామి తదితర ఆలయాలున్నాయి.

## వర్సిటీల్లో ఆచార్యులేరీ?

రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఆచార్యులు కనిపించడం లేదు. రాష్ట్రంలోని యూనివర్సిటీలో బోధన సంక్షోభంలో చిక్కుకున్నయి.ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు కొరత, నిధుల లేమితో నిర్వీర్యం అవుతున్నాయి. విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లు రిటైర్ అవుతున్నారు కానీ నియామకాల ప్రక్రియ మాత్రం చేపట్టడం లేదు. దీంతో విశ్వవిద్యాలయాలు ఖాళీగా మారే పరిస్థితి దాపురించింది.ఒకప్పుడు దేశంలో ఒక వెలుగు వెలిగిన మన విశ్వవిద్యాలయాలు నేడు ప్రతిభను కోల్పోతున్నాయి రాష్ట్రంలో 12 విశ్వవిద్యాలయాల పరిధిలో 2,857 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో 757 (26.50 శాతం) మంది ఆచార్యులు మాత్రమే పనిచేస్తున్నారు. 2,060 (73.50 శాతం) పోస్టులు ఖాళీగా ఉండడం గమనార్హం. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)లో 1,267 ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులుంటే, వాటిలో 376 (29.68 శాతం) మంది మాత్రమే పనిచేస్తున్నారు. ఏకంగా 891 (70.32 శాతం) ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ)లో 409 ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులుంటే, 86 (21.03 శాతం) మంది మాత్రమే విధుల్లో ఉన్నారు. దాదాపు 323 (78.97 శాతం) ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పరిస్థితి ప్రతిష్టాత్మకమైన ఆ రెండు విశ్వవిద్యాలయాలకే పరిమితం కాలేదు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ ఇలాంటి పరిస్థితే ఉన్నది. ప్రతినెలా ప్రొఫెసర్లు ఉద్యోగ విరమణ పొందుతున్నారు. 12 ఏండ్లుగా నియామకాల ప్రక్రియ మాత్రం చేపట్టడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చివరిసారిగా 2013లో విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ పోస్టుల నియామకాల ప్రక్రియ సాగింది. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత వర్సిటీల్లో నియామకాల ప్రక్రియను ప్రభుత్వం చేపట్టకపోవడం గమనార్హం. తెలంగాణ వచ్చినా వర్సిటీల్లో పోస్టుల భర్తీ ఊసే లేదని విద్యార్థులు, నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా సర్కారు పట్టించుకోవడం లేదు. ఇంకోవైపు పలు విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లు లేని కారణంగా ఇతర వర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లను రిజిస్ట్రార్ గా నియమిస్తున్నారు. న్యాక్, ఎన్టీఏ గ్రేడ్లపై ప్రభావం పడుతున్నది. దీంతో ప్రొఫెసర్ల వయోపరిమితిని 60 ఏండ్ల నుంచి 65 ఏండ్లకు పెంచాలన్న ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నత విద్యామండలి పంపించింది. దీనిపై ప్రభుత్వం
నిర్ణ ఓయం తీసుకోవాల్సి ఉన్నది.కానీ విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల పోస్టుల భర్తీకి విధానమే లేకపోవడం గమనార్హం. గతంలో విశ్వవిద్యాలయం యూనిట్గా ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి వర్సిటీలే నోటిఫికేషన్లను విడుదల చేసి నియామకాల ప్రక్రియను చేపట్టే విధానం ఉండేది.

# సమాజాన్ని జాగృతం చేసేవి పత్రికలు మాత్రమే



ఆధునిక జీవితాల్లో పత్రికలకు అత్యంత ప్రాధాన్యత ఉంది.మనిషి ఆలోచన విధానమును,జీవిత గమనం ను మార్చే శక్తి పత్రికలకు ఉంది.ప్రజాస్వామ్య వ్యవస్థ లో పత్రికల పాత్ర ఎనలేనిది.మూల స్తంభాలు పత్రికలే.ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళ ను కధిలిస్తూ వుంది.ఫోర్త్ ఎస్టేట్ గా పత్రికా రంగాన్ని పిలుస్తారు.పత్రికలు లేని సమాజాన్ని ఊహించ లేము.జాతీ యొధ్యమ కాలం,స్వాతంత్ర్య పోరాటం కాలము,గ్రంధాలయ ఉద్యమం కాలం లో వీని పాత్ర వెలకట్ట లేనిది.దేశంలో నవంబర్ 16, 1966వ సంవత్సరంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థాపించారు. ప్రతిసంత్సరం ఈ రోజున నేషనల్ ప్రెస్ డే (జాతీయ పత్రికా దినోత్సవం) గా జరుపుకుంటారు.ఇంటర్నెట్ లో వార్తలు ఎప్పటికప్పుడు అందుతున్నాయి. ఇన్ని రకాలుగా వార్తలు అందుకునే అవకాశము ఏర్పడినా వార్తలను అందుకుంటున్నా నేటికీ ప్రజలు వార్తలకోసం చివరిగా నమ్మేది వార్తాపత్రికలను మాత్రమే . ఒక చేతితో వార్తా పత్రిక మరో చేతిలో టీ కప్పు అది ఒక రకమైన సామాజిక హోదాకు చిహ్నము . ఇది ఒక భాషకు , ఒక ప్రాంతానికి పరిమితమైన విషయము కాదు . ప్రపంచవ్యాప్తం గా వార్తా పత్రికలకు ఏమాత్రము ఆదరణ తగ్గలేదని చెప్పవచ్చు.మన దేశ వార్తాపత్రిక వ్యవస్థకు పునాది 1780 సంవత్సరములో పడింది . ఆనాటికి పాలన బ్రిటిష వారి చేతిలోకి వెళ్ళింది . కలకత్తా నగరము రాజధానిగా పాలన సాగిస్తున్న కాలము . అటువంటి సమయములో తొలి వార్తాపత్రిక గా " హికీస్ బెంగాల్ గెజిట్ " అనేది జనవరి 29.1780 న విడుదల అయింది . ఆ సంవత్సరము లోనే కలకత్తా లో రైటర్స్ బిల్డింగ్ నిర్మాణము కూడా పుర్తయింది . బెంగాల్ గెజిట్ తొలి సంచిక విడుదల అయిన జనవరి 29 ని వార్తాపత్రికా దినోత్సవం గా జరుపుకుంటున్నారు . ఆ పత్రికను ప్రచురించినది " జేమ్స్ అగస్టిన్ హిక్ " అందుకే అతని పేరు .అది ప్రచురితమవుతున్న ప్రాంతమైన బెంగాల్ ను కలిపి ' హికీస్ బెంగాల్ గెజిట్ ' అన్నారు . ఆ పత్రికలోనే తొలి వ్యాపార ప్రకటన విడుదలైంది . వ్యాపార ప్రకటనల్కు నిలయమైన పత్రిక కాబటీ దీనిని ' ఒరిజినల్ కలకత్తా జనరల్ అడ్వటైజర్ ' అని కూడా పిలిచేవారు . అప్పటికి భారతదేశములో అక్షరాస్యత తక్కువ , ఇంగ్లిష్ తెలిసినవారూ తక్కువే అయినా వార్తా పత్రికకు తగినంత ఆదరణ లభించింది . ఈ ప్రజాదరణ గమనించిన కొందరు కొత్త వార్తాపత్రికల్ని ప్రచురించసాగారు . వీటిలో ఇండియన్ గెజిట్ , కలకత్త జర్నల్ , బెంగాల్ హారాకరు , జాన్ బుల్ ఇన్ ది ఈస్ట్ వంటివి ఉన్నాయి .భారతీయులు ప్రముఖం గా భారతీయ పత్రికా రంగం లోకి అడుగు పెట్టింది 1851 లో దాదాభాయ్ నౌరోజి ద్వారా ఆయన ప్రారంభించిన ఒక రాజకీయ పత్రిక వలన . స్వాతంత్ర భావాలు ను ప్రచారము చేయడం ధ్యేయము గా ఆ పత్రికలు పనిచేశాయి. ప్రత్రికలలో వస్తున్న ప్రమాదం బ్రిటిష్ పాలకులు గుర్తించారు .. తమ పాలనకు వ్యతిరేకం గా వచ్చే వార్తల్ని అడ్డుకునే లక్ష్యము తో 1878 లో సెన్సార్ చట్టాన్ని అమలులో పెట్టారు . అయినా నాయకులు ఏమాత్రము వెనుకంజవేయలేదు . ఎఫ్.సి.మెహతా 1882 లో కైసర్–ఎ–హింద్ పత్రికను ప్రారంభించారు. తాను చేపట్టిన సామాజిక సంస్కరణల ప్రచారానికి రాజా రామమోహన రాయ్ కూడా తన సొంత పత్రికను ప్రారంభించారు . పత్త్రికలకున్న పాత్రను స్వాతంత్ర్యయ పోరాటం లో పాల్గొన్న ప్రతీ నాయకుడు గుర్తించాడు . దాదాపు తొలితరం నాయకులందరూ తమ తమ ప్రాంతీయ భాషలలో గాని , ఇంగ్లీషులో లో గాని పత్రికలు నిర్వహించారు . స్వాతంత్ర్య సమరములో పత్రికలు పోషించిన పాత్ర అమోఘము . విద్యావ్యాప్తిలో పత్రికల సంఖ్య పెరిగింది . స్వాతంత్ర్యము సిద్ధించేనాటికి మనదేశములో 10 ముండి 12 ఆంగ్ల దినపత్రికలు ప్రముఖంగా ప్రచారములో ఉన్నాయి. వీటిలో టైమ్స్ ఆఫ్ ఇండియా , స్టేట్స్ మన్ , పయనీర్ పత్రికలు బ్రిటిష్ యజమానులు నడిపించేవారు . జాతీయ భావముతో చెన్నపట్నం లో " ది హిందూ" , ముంబై లో " ఇండియన్ ఎక్స్ ప్రెస్ " ఢిల్లి లో " హిందుస్తాన్ టైమ్స్ , కలకత్తాలో ' అమృత బజార్ ' ఉత్తర భారతం లో ' నేషనల్ హెరాల్డ్ ' , మధ్య భారత లో ' హితవాద ' వెలువడుతుండేవి . మద్రాస్ నుండి ' మెయిల్ ' అనే మరో దినపత్రిక కూడా వచ్చేది . ఆంగ్ల భాషాపత్రికలతో పాటుగా ప్రాంతీయ భాషలలోనూ పత్రికా రంగం వ్యాప్తిచెందింది . అన్ని భాషలవారూ పత్రికల ప్రచురణలో పోటీపడి ప్రచురించేవారు . ప్రతి భాషలో కొన్ని పత్రికలు అత్యున్నత స్థాయికి చేరడం ,ఆ తర్వాత కనుమరుగవడం జరిగింది . తెలుగునాట పాఠకులను విశేషం గా కదిలించిన పత్రికలు ' ఆంధ్ర పత్రిక ' కృష్ణా పత్రిక ,గోల్కొండలు వాటి ప్రాచుర్యము క్రమముగా కోల్పొయి మూతబడ్డాయి . తెలుగు భాషకు సంబంధించినంతవరకు నిర్విఘ్నముగా వెలువడుతున్న వార్తాపత్రిక గా ' జమీన్ రైతు ' ని పేర్కొనవచ్చును . ఎనిమిది శతాబ్దాలకు పైగా ప్రచురణ చరిత్ర దీనికున్నది . మిగిలిన దేశాలలో ఎలా ఉన్నా మనదేశములో వార్తాపత్రికలు తొలి నుండి ఒక స్వతంత్ర విధానాన్ని అనుసరిస్తూనే వచ్చాయి . మన దేశములో వార్తాపత్రికలు ప్రారంభమైన తొలిరోజుల్లో ' గెజిట్ ' తన మోటో గా ఒక చక్కని వాక్యం పచురించింది . మాది ఒక రాజకీయ , వ్యాపార పత్రిక ... అన్ని రాజకీయ పార్టీలకు స్థానము కల్పిస్తాం కాని ఏ రాజకీయ పార్టీ ప్రభావానికి లోను కాము అన్న నాటి గెజిట్ లక్ష్యమే నేటికీ పత్రికలకు ఆదర్శము గా నిలుస్తుంది . ప్రాంతీయ భాషలలో కొన్ని పత్రికలు కొన్ని పార్టీల కొమ్ము కాసేవిగా ముద్రపడ్డాయి . అయితే అటువంటి రాజకీయ ముద్ర ఆయా పత్రికల ఎదుగుదలను ఏదో ఒక సమయం లో దెబ్బతీస్తుంది . రాజకీయ పార్టీలు తమ సిద్ధాంత ప్రచారానికి తమ కంటూ సొంత పత్రికలు ఉండాలని భావించాయి. కొన్ని సంస్థలు పత్రికల్ను నిర్వహిస్తున్నాయి .పత్రికలలో పెద్ద పీట రాజకీయ పత్రికలదే . ప్రాంతీయ భాషలలో పత్రికలకు అధిక ఆదరణ ఉండడం గమనించిన జాతీయ స్థాయి పత్రికలు ప్రాంతీయ ఎడిషన్లను ప్రారంభంచాయి. ఇండియా టుడే , సండే ఇండియన్ వంటి ఆంగ్ల పత్రికలు దక్షిణాది భాషలలో కూడా తమ ప్రచురణలు మొదలు పెట్టాయి . దేశ రాజధాని అయిన ఢిల్లి నగరం నుంచి పలు ప్రాంతీయ భాషా వార్తాపత్రికల ప్రచురణ ప్రారంభమైంది . ఢిల్లిలో మొత్తం 15 భాషలలో వార్తాపత్రికలు వస్తున్నాయి.భారతదేశ జనాభాలో పత్రికలు చదివే పాఠకులు 20 శాతమే ఉన్నారు . అందులో కేవలం 10 శాతము మంది మాత్రమే పత్రికలను కొని చదువుతారు . మిగిలినవారు పత్రికలను పంచుకొని లేదా లైబ్రరీలలో చదువుతుంటారు . కొవిడ్ కారణం గా పత్రికా రంగం తీవ్రం గా ధెబ్బ తింధి.పాటకులు పత్రికలు ఇంటికి వేయించుకొవడం తగ్గింది.పేజీలు కూడా తగ్గినాయి.ఆన్ లైన్ లో పత్రికలు చదివే వారి సంఖ్య క్రమంగా పెరిగింది. పెద్ద పత్రికల ధరలు కూడా సుమారు యేడు రూపాయలు,అయిదు రూపాయలు వుంది. పత్రికలను కొని చదివే అలవాటు తెలుగువారిలో తక్కువగా ఉండడం భాధాకరమైన విషయమే. తమిళనాడు,మహా రాష్ట్ర,ఉత్తర ప్రదేశ్,గుజరాత్ ల లో పత్రికలు కొని చదివే అలవాటు ఎక్కువ అవడం మూలాన పత్రికా రంగం బలము గా స్థిరము గా ఉంది . ఇక్కడ పత్రికలు ఇతర భాషలపత్రికలకన్న తక్కువ ధరకే అందించగలుగుతున్నాయి .పత్రికా నిర్వహణ లోకి కొత్తవారు ప్రవేశిస్తున్నారు . కొత్తదనం తీసుకొస్తున్నారు. పత్రికారంగం మంచి పోటీరంగం అయింది. పెరుగుతున్న సాంకేతిక ప్రక్రియను తగిన రీతిలో వినియోగించుకోగలి గిన వారికి పాఠక ఆదరణ ఏమాత్రం తగ్గడం లేదన్నది నిజము .విశ్లేషకుల అంచనా ప్రకారం ఇటీవల కాలం లో ప్రపంచవ్యాప్తం గా పత్రికా రంగం సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది . ఆర్థిక సంక్షోభం తోడుగా టెలివిజన్ , ఇంటర్నెట్ దెబ్బకు ఆంగ్ల భాషాపత్రికలు బాగా దెబ్బతింటున్నవి. ఐరోపా,అమెరికా ఖండాలలో పత్రికలు పాఠకుల ఆదరణ పొందలేకపోయాయి . ఇటీవల సర్వే ప్రకారము ఐరోపా ఖండం లో పత్రికా పాఠకుల సంఖ్య కేవలం 6.80 కోట్లే. అదే అమెరికాలో ఆ సంఖ్య 11.70 కోట్లు . ఆ రెండు ఖండాలలోని పత్రికా పాఠకుల కలిపిన సంఖ్య కంటే ఎక్కువ మంది భారతదేశములో ఉన్నారు . మన దేశ పత్రిక పాఠకుల సంఖ్య 28 కోట్లు పైనే ఉంటారు అని అంచనా . ప్రపంచం మిగతా ప్రాంతాలలో పాఠకుల సంఖ్య తగ్గుతుంటే భారత్ లో ఏటా 10 శాతము వంతున పెరుగుతుంది . ఇది పత్రికారంగానికి , పాఠకులకు ఆనందం కలిగించే విషము . వార్తా ప్రసారరంగం లో పత్రికలదే పైచేయి

అనే విషయము వాణిజ్య ప్రకటనారంగం కూడా నిర్ధారిస్తుంది . మిగిలిన ఎన్ని రకాలుగా వ్యాపార ప్రకటనలు విడుదల చేసినా వినియోగదారుడి మీద ప్రభావం చూపేది మాత్రం పత్రికా ప్రకటనలే అని వారు భావిస్తున్నరు . పత్రికల్లో ప్రకటనలు ఒకటికన్నా ఎక్కువసార్లు పాఠకుల దృష్టిని ఆకర్షిస్తుంది . అందుకే అడ్వర్టైజింగ్ బడ్జెట్ లో పత్రికా ప్రకటనకే ఎక్కువ కేటాయిస్తున్నారు:నేడు పత్రికలు కేవలం వార్తలు మాత్రమే అందించడం లేదు . అన్ని వర్గాలవారికి సంబంధించిన అంశాలను , క్రీడలు , విజ్ఞానం, జీ . కే,ఆరోగ్యము , యువతకు సంబంధించిన అంశాలు మున్నగు పలు రకాల విషయాలు ప్రజకు అందిస్తున్నాయి. పత్రికలు సమాజానికి చేస్తున్న సేవ ,విద్య , ఉపాధికి సంబంధిచిన అంశాలు ప్రత్యేకం గా అందిస్తున్నారు . ఆయా అంశాలకోసం ప్రత్యేక పత్రికలే వెలువడుతున్నాయి . ఆరోగ్యము , మహిళా అంశాలు , సినిమా , హాస్యము ఇలా విడివిడిగా ప్రతి అంశాన్ని ప్రత్యేకంగా ప్రచురిస్తున్న పత్రికలూ ఉన్నాయి,.ఆదివారం సండే స్పెషల్ కూడా విడుదల చేస్తున్నాయి. సాంకేతిక ప్రగతిని పత్రికల తయారీలో ఉపయోగించుకుం టున్నారు. కొన్ని పత్రికల్లో సిని పేజీలు పెట్టి వార్తలు లేకుండా చేస్తూ ఇబ్బంది కి గురి చేస్తూవున్నారు.హత్యలు,రేపులు ,మాన భంగం లాంటి వాటిని పతాక శీర్షికలో పెట్టి పాటకుల అబిప్రాయాలకి గౌరవం ఇవ్వకుండా ప్రచురిస్తూ పత్రిక విలువలకు తిలోదకాలిచ్చి పత్రికల పట్ల ద్వేషం కలిగేలా కొన్ని యాజమాన్యాలు వ్యహహరిస్థూవున్నాయి.ప్రజా సమస్యలు వెలికి తీసెలా పత్రికలు కృషి చేయాలి.అన్ని పత్రికలను,పాత్రికేయులను గౌరవించుధాం.పత్రికా స్వేచ్ఛను కాపాడుధాం.పత్రికా దినోత్సవంని జరుపుకుంధాం. ప్రభుత్వాలు పాత్రికేయుల సంక్షేమము కు కృషి చేయాలి.

**కామిడి సతీష్ రెడ్డి**

# సివిల్ పంచాయితీల్లో తలదూర్చొద్దు





**-మిస్సింగ్ కేసులపై అలర్ట్‌గా ఉండాలి**
**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**
**-పోలీస్ అధికారులకు దిశానిర్దేశం**

**వరంగల్ బ్యూరో, (నినాదం న్యూస్):** ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు. నెలవారీ సమీక్షలో భాగంగా మంగళవారం కమిషనరేట్ కార్యాలయంలో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పెండింగ్ కేసులు, నేరస్తుల అరెస్టు, దర్యాప్తు, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గ్రేవ్ కేసులు, మహిళలపై, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి పోలీస్ స్టేషన్ వారిగా సమీక్షించారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ.. గత ఏడాది సమన్వయంతో పనిచేసి కొద్ది వరకు నేరాలను నియంత్రించగలిగామని. ఇదే స్ఫూర్తితో గత అనుభవాలను దృష్టిలో వుంచుకొని మరింత మెరుగైన పనితీరు ప్రదర్శిద్దామన్నారు. బాధ్యతాయుతంగా పనిచేయాలని, నేరాల కట్టడి కోసం ప్లాన్ ఆఫ్ యాక్షన్‌తో పని చేయాలని ఆదేశించారు. మహిళలకు సంబంధించిన కేసుల పట్ల తక్షణమే స్పందించాలని, పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. నిజాయితీగా పనిచేయాలని, సివిల్ పంచాయితీలకు దూరంగా వుండాలని, తప్పుడు కేసు నమోదు చేయవద్దని సూచించారు. సమావేశంలో డీసీపీలు షేక్ సలీమా, రవీందర్, ఏఎస్పీ చేతన్‌తోపాటు ఏసీపీలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# బస్ స్టేషన్ కల నెరవేరబోతోంది





**-త్వరలోనే కార్యరూపం దాల్చబోతోంది**
**-కాజీపేటలో డిగ్రీ కళాశాల, దవాఖాన ఏర్పాటు చేస్తాం..**
**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**
**-రైల్వే స్టేషన్ సమీపంలో స్థల పరిశీలన**
**-పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు**

**వరంగల్ బ్యూరో, (నినాదం న్యూస్) :** కాజీపేటలో బస్ స్టేషన్ నిర్మాణం తన కలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాజీపేట నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. త్వరలోనే కాజీపేటలో డిగ్రీ కళాశాల, మెరుగైన వైద్యం కోసం దవాఖాన ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రైల్వే స్టేషన్ ఎదురుగా కుడి వైపున కానీ ఎడమ వైపున కానీ బస్ స్టాండ్ నిర్మాణానికి అనువైన స్థలాలను ఉన్నాయని రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కాజీపేట ఆవరణలో నూతన బస్ స్టాండ్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ ప్రావీణ్య, ఏడీఆర్ఎం గోపాల్ స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నాయిని మీడియాతో మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా కాజీపేట బస్టాండ్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని విమర్శించారు. విస్తృతమైన రైల్వే కనెక్షన్‌లలో కీలకమైన జంక్షన్ కాజీపేట అని పేర్కొన్నారు. బస్టాండు ఏర్పాటుతో ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులకు సేవలు అందుతాయని వెల్లడించారు. ఎంతో మంది నాయకులు, ప్రజలు కాజీపేట బస్ స్టేషన్ నిర్మాణం కోసం పోరాటాలు చేశారని, గతంలో తాను కూడా ధర్నాలు, రాస్తారోకో చేశానని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక దృష్టితో రైల్వే అధికారులు మొదటి అడుగు వేశారని తెలిపారు. రానున్న అతికొద్ది రోజుల్లోనే రైల్వే బ్రిడ్జి నిర్మాణం పూర్తి అవుతుందని, తదనంతరం కాజీపేట బస్ స్టేషన్ నిర్మాణానికి అనుమతులు వస్తాయని రైల్వే అధికారులు సహకారాలు అందిస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య రైల్వే అధికారులు చూపించిన మ్యాప్ ను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు.

# శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణన్

**తిరుమల,జనవరి28(నినాదం న్యూస్):** శ్రీవారిని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణన్ మంగళవారం దర్శించుకున్నారు. బుధవారం జీఎస్ఎల్వీ ఏఫ్-15 శాటిలైట్‌ని ప్రయోగించనున్న నేపథ్యంలో ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. నారాయణన్‌కు అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. వెంకన్నను దర్శించుకున్న ఇస్రో ఛైర్మన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం కొత్త మైలురాయిని చేరుకోబో తున్నట్లు ఇస్రో ఛైర్మన్ నారాయణన్ తెలిపారు. 1979లో శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలో మొదటి ప్రయోగం నిర్వహించగా.. బుధవారం నిర్వహించే ప్రయోగం వందోదని ఇస్రో ఛైర్మన్ తెలిపారు. జీఎస్ ఎల్వీ ఏఫ్-15 శాటిలైట్ అంతరిక్షంలోకి పంపడం ద్వారా నావిగేషన్‌ను సులభంగా వినియోగించుకునే అవకాశం లభిస్తుందని నారాయణన్ చెప్పారు. ఇప్పటివరకూ 433 విదేశీ ఉపగ్రహాలను శ్రీహరికోట నుంచి ప్రయోగించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. రూ.4 వేల కోట్ల వ్యయంతో మూడో లాంచ్ ఫ్యాడ్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు.

## ఫిబ్రవరి 2న
## పగడాల వెంకటేశ్వర స్వామి జాతర



**నర్సంపేట జనవరి 28 ( నినాదం న్యూస్ ) :** ఖానాపురం మండలం ధర్మరావుపేట శివారులో గల శ్రీ స్వయంభు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ పగడాల వెంకటేశ్వర స్వామి దేవస్థానం నాలుగవ వార్షికోత్సవ ఉత్సవాల పోస్టర్ ను ఆలయ నిర్వహణ కమిటి ఆవిష్కరించింది. ఈ పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా ఫిబ్రవరి 2 ఆదివారం రోజున శ్రీ శివ నాగేంద్ర స్వామి నవగ్రహాలు , సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహాల ప్రతిష్ట , వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించబడుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. గుడి పురోహితులు అన్వేష్ శాస్త్రి మాట్లాడుతూ ఆలయ జాతర విగ్రహా ప్రతిష్టా మహోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడి నిర్మాణ కర్త కార్యక్రమ నిర్వాహకులు మాద్రాజు వెంకన్న ,గ్రామ పెద్దలు వెన్ను సమ్మయ్య , వల్లే శీను , మేడి సమ్మయ్య , కత్తల వెంకన్న ,అటీక కుమారస్వామి ,లింగ బత్తుల యాకస్వామి ,తక్కలపల్లి కరుణాకర్ , జోకురి మల్లికార్జున్ ,కొండ సాంబయ్య , జినుకల అశోక్ ,అణువుల సోమయ్య , వల్లే ఐలయ్య ,ఆరెల్లి సాయిరాయుడు పాల్గోన్నారు.

## యువకులు అత్యాచారం

**హైదరాబాద్ నినాదం న్యూస్:** 14 ఏళ్ల మైనర్ లంబాడా అమ్మాయిపై నలుగురు యువకులు అత్యాచారం చేశారు. ఈ ఘటన రెండు సంవత్సరాల క్రితం చత్రినాక వద్ద చోటు చేసుకుంది. నిందితులు, అమ్మాయిని మాయమాటలు చెప్పి ఓ ఇంటికి తీసుకెళ్లారు. అక్కడ ఆమెకు మద్యం తాగించేందుకు యత్నించారు. ఆమె నిరాకరించగా, నిందితులు ఆమెను లైంగికంగా వేధించారు. ఒకరు ఆమె పొట్టపై తన్నడంతో, ఆమె అచేతనంగా పడిపోయింది. కొన్ని గంటల తర్వాత, ఆమె స్పృహ లోకి వచ్చింది. తన బట్టలు చిరిగిపోయి ఉన్నాయని, శరీరంలో నొప్పిగా అనిపించిందని తెలిపింది. ఆపై, అక్కడి నుంచి బయటకు వచ్చి పరుగెత్తి.. తల్లిదండ్రులకు జరిగిన విషయం వివరించింది. వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా, నిందితులపై సామూహిక అత్యాచారం, లైంగిక వేధింపు కేసు నమోద్కెంది. న్యాయ విచారణలో నిందితులు అమ్మాయిని వివాహం చేసుకోవాలని కోరారు. అయితే ఆమె న్యాయపరమైన పోరాటాన్ని కొనసాగించింది. మేజిస్ట్రేట్ సమక్షంలో నిర్వహించిన ఐడెంటిఫికేషన్ పరేడ్‌లో, బాలిక నిందితులను స్పష్టంగా గుర్తించింది. కోర్టులో పలుమార్లు నిందితుల తరపు న్యాయవాదులు క్రాస్ ఎక్జామినేషన్ చేసినా బాలిక ధ్కెర్యంగా నిలబడిరదని ఒక పోలీసు అధికారి తెలిపారు. కోర్టు బాలికకు రూ.7 లక్షల పరిహారం మంజూరు చేసింది. అయితే, బాలికను ఈ ప్రమాదంలోకి లాగిన స్నేహితురాలు ఇంకా జువెన్కెల్ న్యాయ మండలిలో విచారణ ఎదుర్కొంటోంది. ఘటన జరిగిన సమయంలో బాధితురాలు మైనర్ గా ఉన్నారు. ఈ ఘాతుకానికి పాల్పడిన నిందితులకు కోర్టు కఠినమైన శిక్ష విధించింది. ఇద్దరు నిందితులకు 25 సంవత్సరాల శిక్ష విధించగా, మరో ఇద్దరికి 5 సంవత్సరాల శిక్ష విధించింది. ఘటన అనంతరం బాధిత బాలికను వివాహం చేసుకునేందుకు నిందితులు సిద్ధ పడ్డారు. కానీ బాలిక న్యాయపరమైన పోరాటాన్ని కొనసాగించి నిందితులకు శిక్ష పడేలా పోరాటం చేసిందని పోలీసులు తెలిపారు.

## వాతావరణంలో మార్పులు

**సంగారెడ్డి జిల్లా,జనవరి28(నినాదం న్యూస్):** హైదరాబాద్‌లో సగటు ఉష్ణోగ్రతలు 18 డిగ్రీల సెల్సియస్ పరిధిలో ఉంటాయి. అయితే, ఇటీవల జనవరి మధ్యకాలం నుంచి వీటిలో గణనీయమైన హెచ్చుతగ్గులు చోటుచేసుకున్నాయి. ఉదాహరణకు, జనవరిలో ఉష్ణోగ్రతలు 12 డిగ్రీల సెల్సియస్ వరకు పడిపోయాయి. ఏప్రిల్ నాటికి ఉష్ణోగ్రత 36-34 డిగ్రీల మధ్యకు చేరుకుంటుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. గడిచిన 5 సంవత్సరాలతో పోలిస్తే ఫిబ్రవరిలో వచ్చిన వాతావరణ మార్పులు చాలా క్లిష్టంగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. జనవరిలోనే హైదరాబాద్ చల్లగా ఉంటుంది. ప్రతి ఏడాది జనవరిలో సగటున ఉష్ణోగ్రతలు 15.6 నుండి 28.5 వరకు నమోదు అవుతాయి. 2022లో జనవరిలో 12లో సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయింది. 2020 లో 11 డిగ్రీల ఉష్ణోగ్రతలు కూడా నమోదయ్యాయి. ఒక 2015 జనవరిలో మాత్రం 34 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ సంవత్సరం వాతావరణ మార్పులు ప్రకృతిపై తీవ్రమైన ప్రభావం చూపుతాయన్నారు.